S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుక.. మన పత్రిక | తెలుగు దినపత్రిక

సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 83 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 8 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

## కేంద్ర బడ్జెట్‌పై సందిగ్ధం

ఫిబ్రవరి 1న ఆదివారం కావడంతో కొంత చర్చ

త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం



4 పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నా యి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశపెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా? అనే చర్చ జరుగుతోంది.




# మున్సిపల్ ఎన్నికలపై ఈసీ కసరత్తు

ఈ నెల 16 నాటికి ఓటర్ల తుది జాబితా

- 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాల ముసాయిదా
- 2019 నాటి ఓటరు జాబితానే తీసుకోవాలని ఆదేశం
- కలెక్టర్లతో స్టేట్ ఎలక్షన్ కమిషన్ వీసీ

**హైదరాబాద్, జనవరి 7:** ఓటర్ల జాబితా సవరణ గడువును రాష్ట్ర ఎన్నికల సంఘం పొడిగించింది. ఈ నెల 13 నాటి కి పోలింగ్‌స్టేషన్ల వివరాల ముసాయిదా ప్రచురించాలని ఎస్ఈసీ ఆదేశించారు. ఈ నెల 16 నాటికి ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని స్పష్టం చేశారు. బ్యాలెట్ బాక్సులు, సిబ్బంది నియామకంపై చర్చించారు. ఇప్పటికే జిల్లా, మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించిన ఈసీ.. గురువారం రాజకీయ పార్టీల రాష్ట్ర స్థాయి ప్రతినిధులతో సమావేశం కానుంది. తెలంగాణలో గడువు ముగిసిన 117 మున్సిపాల్టీ పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.

మిగతా 2 లో



రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఈ నెల 20వ తేదీలోగా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు మొదలు పెట్టాయి. ఇందులో భాగంగా మున్సిపల్ ఎన్నికలపై ఉన్నతాధికా రులతో ఎస్ఈసీ రాణికుముదిని బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## కేసీఆర్ అప్పులు చేసింది నిజమే..

- ఆ అప్పులు తెలంగాణ అభివృద్ధి కోసమే
- సీఎం రేవంత్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు
- బీఆర్ఎస్ నేత కేటీఆర్



4

## ఫోన్ ట్యాపింగ్ కేసు సీఎం సోదరుడికి సిట్ నోటీసులు

- ఉదయం 11 గంటలకు రావాలని ఆదేశాలు
- ఆయనతో పాటు ఇద్దరు బీఆర్ఎస్ నేతలు కూడా..

2



## గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

- తెలుగుజాతి ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి
- రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడడం సరికాదు
- దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి
- దేవాదులకు తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు
- జగన్ వల్లనే మరో ఆరేళ్లు వెనక్కిపోయిన పోలవరం
- జగన్ అవినీతి కేసులపై విచారణకు 30 ఏళ్లు పట్టవచ్చు
- పనులు పరిశీలించాక... మీడియాతో చంద్రబాబు



**ఏలూరు :** గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నట్లు వెల్లడించారు. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం

మిగతా 5 లో

## అమరావతికి చట్టబద్ధత కల్పించండి

- అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ
- పార్లమెంటులో బిల్లు పెట్టాలని విజ్ఞప్తి



5



## కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

ముగ్గురు ఉగ్రవాదుల హతం

వివరాలు 3వ పేజీలో

## 13 నుంచి హైదరాబాద్‌లో కైట్ ఫెస్టివల్

17 వరకు అన్ని చెరువుల వద్ద ఉత్సవాలు

మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

వివరాలు 2వ పేజీలో

## నిన్న ప్రియురాలు.. నేడు ప్రియుడు

- విషాదాంతం అయిన ప్రేమజంట జీవితం
- ఉరేసుకుని ప్రేమికురాలు బలవన్మరణం
- తట్టుకోలేక ప్రియుడు కూడా ఆత్మహత్య
- ఇరు కుటుంబాల్లో పెను విషాదం

ప్రియురాలి మరణాన్ని తట్టుకోలేక ప్రియుడు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లెలో చోటుచేసుకుంది.






## జైలులో మత్తు పదార్థాల సరఫరా

- నిజామాబాద్ జైలర్ ఉపేందర్ సస్పెన్షన్
- మరో జైలర్ ఆదిలాబాద్‌కు బదిలీ

2



## ప్రేమ పేరుతో మైనర్ బాలికపై అత్యాచారం

కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

వివరాలు 5వ పేజీలో




# జైలులో మత్తు పదార్థాల సరఫరా

## నిజామాబాద్ జైలర్ ఉపేందర్ సస్పెన్షన్

**నిజామాబాద్, జనవరి 7:** జిల్లా జైలులో గంజాయి దొరికిన ఘటనపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. జైలులో డ్రగ్స్‌తో పాటు ఇతర మత్తు పదార్థాలు సరఫరా అవుతుందన్న ఆరోపణలపై జైళ్ల శాఖ డీఐజీ, ఐజీ పూర్తి స్థాయిలో విచారణ జరిపారు. ఈ విచారణ నివేదిక ఆధారంగా జైలర్ ఉపేందర్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. మరో జైలర్ సాయి సురేశ్‌ను ఆదిలాబాద్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే సూపరింటెండెంట్ దశరథాన్ని నెల రోజులు సెలవులపై వెళ్లాలని ఆదేశించారు.ఇక వరంగల్ జైలర్‌గా పనిచేస్తున్న పూర్ణచందర్‌కు నిజామాబాద్ జైలర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చినట్లు తెలుస్తోంది. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆనంద్‌రావుకు ఇంచార్జి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు అప్పగించారు. జైలు అధికారులతో కలిసి పనిచేసినట్లు తేలిన ఖైదీలను ఇతర జైళ్లకు మార్చారు.

# సీఎం సోదరుడికి సిట్ నోటీసులు

**హైదరాబాద్, జనవరి 7 :** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) అధికారులు.. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది.. నేడు(గురువారం) ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసులో అధికారులు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి విపక్ష నాయకుడిగా ఉన్న రోజుల్లో కొండల్ రెడ్డి ఫోన్‌ను ట్యాప్ చేశారని దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలం తీసుకోవడం కోసం విచారణకు పిలుస్తున్నారు. ఇదే కేసులో మరో ఇద్దరు బీఆర్‌ఎస్ నేతలకూ నోటీసులు వెళ్లాయి. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్యలను కూడా నేడు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని పోలీసులు ఆదేశించారు. ఇప్పటికే బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండలరావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్ రావులకు కూడా ఇలాంటి నోటీసులు జారీ అయ్యాయి.

# బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

## ఐదు కేసుల్లో బెయిల్‌ను తిరస్కరించిన నాంపల్లి కోర్టు

**హైదరాబాద్, జనవరి 7:** పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి ఇటీవల నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. ఈ బెయిల్ పిటిషన్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తాను హైదరాబాద్ వదిలి వెళ్లనని.. పోలీసు విచారణకు సహకరిస్తానని రవి కోర్టుకు తెలిపారు. ఇకపై పైరసీ చేయనని మొర పెట్టుకున్నాడు. మ-రోవైపు కేసు దర్యాప్తు దశలో ఉన్నదని పోలీసులు కోర్టుకు తెలిపారు. అలాగే ఇమ్మడి రవికిరవికి పలు దేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఐబొమ్మ రవి అభ్యర్థనను తోసిపుచ్చింది. ఐదు కేసుల్లోనూ బెయిల్ ఇచ్చేందుకు తిరస్కరించింది. ఆ బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

# 50 కోట్ల జీఎస్టీ ఎగవేత

## ఆరెంజ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అరెస్ట్

## ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ఎండీ చేతన్ కూడా అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 7:** జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. జనవరి 6న జరిగిన ఈ అరె-స్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. మెసర్స్ ఆరెంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వసూలు చేసిన రూ.28.24 కోట్ల జీఎస్టీని గడువు ముగిసిన మూడు నెలలు గడిచినా ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా అక్రమంగా దాచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా, మెసర్స్ ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతన్ ఎన్ రూ.22 కోట్ల మేర నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి సూత్రధారిగా వ్యవహరించినట్టు డీజీజీఐ గుర్తించింది. ఈ ఇద్దరిపై సీజీఎస్టీ చట్టం నిబంధనల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్టు అధికారులు తెలిపారు. సంఘటితంగా జరుగుతున్న పన్ను మోసాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని డీజీజీఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ స్పష్టం చేసింది. పన్ను చెల్లింపుదారులు చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని, జీఎస్టీ ఎగవేతకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని డీజీజీఐ హెచ్చరించింది.

# కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

**శ్రీనగర్, జనవరి 7:** జమ్మూకశ్మీర్ లోని కథువా జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఇద్దరు ముగ్గురు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్టు సమాచారం అందడంతో గాలింపు చర్యలు జరుపుతున్నట్టు అధికారులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో బిలావర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కమద్ నల్లా సమీపంలో ఒక టెర్రరిస్టును స్థానికులు గుర్తించారు. ధన్ను పరోల్ వద్ద కూడా ఉదయం అతన్ని చూసినట్టు అధికారులకు సమాచారం అందింది. దీంతో అదనపు బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఎస్ఓజీతో పాటు సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్టు జమ్మూ ఐజీపీ భీమ్ సేన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఏడాది భద్రతా బలగాలు చేపట్టిన తొలి కీలక ఆపరేషన్ ఇదేనని, జమ్మూ ఐజీ, కథువా ఎస్ఎస్‌పీ శర్మ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారని భద్రతా బలగాలు తెలిపాయి. ప్రస్తుతం ఎదురెదురు కాల్పులు కొనసాగుతున్నాయి.

# మున్సిపల్ ఎన్నికలపై ఈసీ కసరత్తు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ ఎన్నికల సంఘం కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో 2019 నాటి ఓటరు జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని ఆదేశాలను జారీ చేసింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఎన్నికల సంఘం అధికారులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇదే సమయంలో కలెక్టర్లతో స్టేట్ ఎలక్షన్ కమిషన్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల కోసం 2019 నాటి ఓటరు జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని ఈసీ ఆదేశించింది. అలాగే, ఈనెల 16వ తేదీన ఓటరు తుది జాబితాను విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాల ముసాయిదా ప్రచురించాలి. టీపోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల వివరాలు అప్‌లోడ్ చేయాలని తెలిపింది.




ఇక, పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటరు వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. అలాగే, ఆన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశం ఇచ్చింది. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళి కఠినంగా అమలు చేయాలని ఆదేశాల్లో పేర్కొంది.

# 13 నుంచి కైట్ ఫెస్టివల్




## 17 వరకు అన్ని చెరువుల వద్ద ఉత్సవాలు

## మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

## అధికారులతో కలిసి ఉత్సవాలపై సమీక్ష

**హైదరాబాద్, జనవరి 7:** ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ఫ్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థాయిలాండ్, కొరియా, జపాన్, పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ / ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు. రాత్రివేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే 'నైట్ ఫ్లయింగ్'కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ కానుందని అన్నారు. తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక వద్ద సుమారు 100 చేనేత, హస్తకళల స్టాల్స్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రుచులతో కూడిన 60 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ సహకారంతో జరిగే ఈ ఉత్సవంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిన వారు తమ ఇళ్లలో తయారు చేసిన 1,200 కంటే ఎక్కువ రకాల మిఠాయిలను ప్రదర్శిస్తారని అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా మార్చడానికి ప్రత్యేక సొసైటీ స్థాపన చేస్తున్నామని అన్నారు. పర్యాటకుల భద్రత కోసం 'టూరిస్ట్ పోలీస్' అందుబాటులోకి వస్తుందన్నారు. పర్యాటకం అంటే కేవలం సందర్శన కాదు, అది ఒక అనుభూతి. అది మనల్ని మూసధోరణుల నుంచి బయటపడేలా చేసి, మానసిక వికాసానికి, ఉత్సాహానికి దోహదపడుతుంది. వారసత్వ కట్టడాల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ మా ప్రభుత్వ బాధ్యత. మన పర్యాటకానికి యువత, టెక్కీలు, మీడియా, సెలబ్రిటీలు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్లు రాయబారులుగా మారి... 'తెలంగాణ జరూర్ ఆనా' అంటే తెలంగాణకు తప్పక రండి అనే ఆత్మీయ పిలుపును ప్రపంచానికి చాటాలని కోరుతున్నట్లు వెల్లడించారు. పర్యాటకంపై అధికారులతో మంత్రి సమీక్షించి వివరాలు వెల్లడించారు.

# గిరిజన సంక్షేమానికి కృషి

## ఎప్పుడూ లేనంతగా నిధుల కేటాయింపు

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన సీతక్క

**ములుగు, జనవరి 7:** గిరిజనలు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, గతంలో ఎప్పుడూ లేని విధంగా రేవంత్ నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, స్థానిక డీడీ దబ్బకట్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఆదివాసీల ఆత్మగౌరవం, అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర రూపుదిద్దుకుంటుందని, జాతర పవిత్రతను కాపాడాలని మంత్రి సీతక్క సూచించారు. పూజారులు, ఆదివాసీ సంఘాల నాయకుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలన్నారు. జాతర నిర్వహణపై ఆదివాసీ సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను తెలపాలని సూచించారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసం మేడారం జాతర కలకలాం గుర్తుండిపోయేలా ఆలయ ప్రాంగణం రూపుదిద్దుకుంటుందని వెల్లడించారు. చిలకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకొచ్చేటప్పుడు ఆదివాసీ యువజన సంఘాలు సమన్వయం పాటించాలని, వలంటరీ సభ్యులకు, మహిళలకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. జాతర సమయంలో ఇసుక లారీల రవాణాను పూర్తిగా నిలిపివేయనున్నట్లు వివరించారు. జాతరకు వచ్చే భక్తులు ఏ విధంగా దర్శనం చేసుకోవాలనే అంశంపై ప్రత్యే క రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించామని అన్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా



జాతరకు ఏర్పాట్లు చేస్తున్నామని, అభివృద్ధిక శ్రీకారం చుట్టామని అన్నారు.

# నిన్న ప్రియురాలు.. నేడు ప్రియుడు

## విషాదాంతం అయిన ప్రేమజంట జీవితం

## ఉరేసుకుని ప్రేమికురాలు బలవన్మరణం

## తట్టుకోలేక ప్రియుడు కూడా ఆత్మహత్య

## ఇరు కుటుంబాల్లో పెను విషాదం

**హైదరాబాద్, జనవరి 7:** ప్రియురాలి మరణాన్ని తట్టుకోలేక ప్రియుడు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లెలో చోటుచేసుకుంది. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో పూజ అనే 17 ఏళ్ల యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తమ బిడ్డ ఆత్మహత్యకు కారణం అదే గ్రామానికి చెందిన సిద్దగోని మహేష్ అని మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం మహేష్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ పల్లె సమీపంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని.. నిప్పంటించుకుని తీవ్ర గాయాలతో మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో




పోతురాజు అలివేలు కూతురు పోతురాజు పూజ (16)అనే విద్యార్థిని ఇబ్రహీంపట్నంలోని కార్తికేయ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. పూజా తండ్రి పదహారేళ్ల క్రితం మృతి చెందడంతో అప్పటినుంచి తన తల్లి అలివేలు కుమారుడు కుమార్తె ఇరువురిని పెంచి పోషించింది. అదే గ్రామానికి చెందిన సిద్ధగోని యాదయ్య కుమారుడు సిద్ధగోని మహేష్ (20) నాలుగు ఐదు నెలలుగా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు. విషయం ఇరు కుటుంబాల్లో తెలవడంతో వీరిని గత కొన్ని రోజులుగా కలుసుకోకుండా చేశారు. దీంతో ఇటీవలే మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. కొన్ని రోజులు దవాఖానాలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డాడు. మహేష్ పురుగుల మందు తాగిన విషయాన్ని తెలుసుకున్న పూజ సైతం మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించింది. ఆమె సైతం ప్రాణాలతో బయటపడింది. పెళ్లి చేసుకోకుంటే చస్తానని మహేష్ ఫోన్ చేసి చెప్పడంతో.. పూజ మానసిక ఒత్తిడికి గురైంది. తన ప్రియుడు ఆత్మహత్య చేసుకుంటాడేమోనని దిగులుతో తానే మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం 8గంటలకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పూజ మృతి చెందడంతో గ్రామంలో కొద్దిసేపు ఆందోళన నెలకొంది. పోలీసుల రంగప్రవేశంతో పూజ మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. పూజ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న మహేష్ బుధవారం హయత్ నగర్ పరిధిలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో అటు పూజ ఇటు మహేష్ ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో మేడిపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇరు కుటుంబాలలో రోదనలు మిన్నంటాయి.

# కేసీఆర్ అప్పులు చేసింది నిజమే



- ఆ అప్పులు తెలంగాణ అభివృద్ధి కోసమే
- సీఎం రేవంత్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు
- కొత్త బిఆర్ఎస్ నేత కేటీఆర్

**ఖమ్మం, జనవరి 7:** తెలంగాణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అద్భుతమైన ప్రాజెక్టులు తీసుకొచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ అప్పు చేసిన మాట వాస్తవమేనని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయితే చేసిన అప్పు రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించారని వివరించారు. ఇందులో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదన్నారు. ఇకపోతే సీఎం రేవంత్ రెడ్డి తీవ్రమైన ఫ్రస్టేషన్‌లో ఉన్నారని కేటీఆర్ అన్నారు. ఆయనలో అంత ఫ్రస్టేషన్ ఎందుకో తనకు అర్థంకావడం లేదని తెలిపారు. సెక్యూరిటీ వాళ్ళతో పాటు పోలీసుల్ని సైతం ఆయన కొడుతున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో ఉన్నాడని.. అరుస్తున్నాడు.. కొడుతున్నాడు.. రేపు ఎవరినైనా కరుస్తాడేమో జాగ్రత్త' అంటూ సీఎం భార్య గీతకు ఈ సందర్భంగా కేటీఆర్ హితవు పలికారు. అధికార కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలకు, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతల మధ్య మాటలు తూటాలు పేలుతున్న క్రమంలో కెటిఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ రెండు పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలతో మాటల వేడి బాగా పెరిగింది. తాజాగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం హైదబారాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డిని రైతుబంధు ఏమైందని ప్రశ్నిస్తే.. లాగులో తొండలు వదులుతాం అంటున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు న్యూఢిల్లీ పోయి కప్పం కట్టి వస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో కప్పం కట్టకపోతే తన పదవి ఉండదని.. ఊడిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్‌కి తెలుసునన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ వెళ్లి చదువుకుంటే తప్పు.. ఆయన మాత్రం ఆంధ్రాలోని భీమవరంకు చెందిన వ్యక్తిని అల్లుడిగా తెచ్చుకోవచ్చు నంటూ కేటీఆర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను అమెరికాలో బాత్‌రూమ్‌లు కడుక్కుంటున్నానని అన్నారు. మరి అమెరికాలో మీ సోదరుడు జగదీష్ రెడ్డి కూడా ఉన్నాడని.. ఆయన తన ఇంట్లో ఆయనే కడుక్కోవట్లేదా? అంటూ సీఎం రేవంత్‌ను ఈ సందర్భంగా కేటీఆర్ చురకలంటించారు. అమెరికాలో ఎవరింట్లో పనులు వాళ్ళే చేసుకుంటారని.. ఈ విషయం తెలయకుంటే తెలుసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రజలు.. మిమ్మల్ని గెలిపించింది ఈ పనికిమాలిన డైలాగుల కోసం కాదని.. పనిచేసి చూపించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు. యూరియా బస్తాల కోసం ప్రతి రోజు షాపుల ముందు రైతులు క్యూ కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపుల్లో యూరియా లేనప్పుడు అందుకోసం రూపొందించిన యాప్‌లు ఏమి చేస్తాయంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. యూరియా అంశంలో యాప్‌ల సమస్య రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కొత్త డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా మళ్ళీ కార్డులు తీసుకు వస్తామని ప్రభుత్వం చెబుతుందన్నారు.

### ముగ్గురు మంత్రులు ఉన్నా ఒరిగిందేమీ లేదు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేసిందేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. నాడు ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కేసీఆర్‌గారు సీతారామసాగర్ ప్రాజెక్టును నిర్మించతలపెట్టి 90 శాతం పనులను పూర్తిచేశారని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో 7.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, గోదావరి జలాలపై పూర్తి హక్కులు ఖమ్మం జిల్లాకే దక్కాలని నాడు కేసీఆర్ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమిషన్‌లకు కక్కుర్తిపడి ప్రాజెక్టును పక్కనపెట్టారని మండిపడ్డారు. ఆ ముగ్గురు మంత్రులు ప్రజలకు మేలు చేయగల మొనగాళ్లు కాదని, మోసగాళ్లని కేటీఆర్ విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపి నామా నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్, రాజ్యసభ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.

# డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

- అన్ని వేళ్లూ ఒకేవైపు చూపిస్తున్నా చర్యలేవీ
- అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ పారిపోయింది
- బిజెపి మాత్రమే సమర్థ విపక్షంగా పనిచేసింది
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**మెదక్, జనవరి 7:** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ డైలీ సీరియల్‌లా సాగుతోందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మెదక్‌లో రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు డైలీ సీరియల్‌లా సాగుతోందని వ్యంగ్యంగా అన్నారు. కొండను తవ్వి ఎలుకను ఈ సిట్ పడుతుందో లేదో అంటూ సందేహం వ్యక్తం చేశారు. డేటాను సర్వీస్ ప్రొవైడర్ల వద్ద తీసుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. నేడు కొండల్ రెడ్డి, రేపు ఆయన డ్రైవర్ ఇలా ఎన్నాళ్లు అంటూ? సిట్ వ్యవహారశైలిపై ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. కర్త, కర్మ అన్ని ఒకరివైపే వేలు చూపిస్తున్నాయని.. కానీ ఆయనను పిలిచేందుకు భయపడుతున్నారంటూ రఘునందన్ పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ తతంగమంతా ఎన్నికల కోసం పిలుస్తున్నట్లుగా ఉందన్నారు. సిట్ కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌లా మారిందంటూ ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫస్ట్ బాధితుడిని తానేనని గుర్తు చేశారు. మొక్కుబడిగా ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిం దంటూ రాష్ట్ర ప్రభుత్వంపై రఘునందన్ రావు మండిపడ్డారు. అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి.. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పూర్తి వైఫల్యం చెందిందని విమర్శించారు. నీటి అంశాలపై చర్చకు పాలక పక్షం మీనమేషాలు లెక్కిస్తే.. బీఆర్ఎస్ పార్టీ భయపడి పారిపోయిందని పేర్కొన్నారు. తమ సంఖ్య తక్కువ ఉన్నా గట్టిగా పోరాడి.. పాలక పక్షాన్ని బీజేపీ నిలదీసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపి శాసనసభా పక్ష నేత మహేశ్వర రెడ్డిని అభినందిస్తున్నానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుంటే.. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా సభలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పాలమూరు జిల్లా మీద, కృష్ణా జలాల మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఇదంటూ అధికార పార్టీ సభ్యులపై నిప్పులు చెరిగారు. కొంతమంది తమ పార్టీ నుంచి వలసపోతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆలోచించుకోవాలంటూ వలస నేతలకు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. యెన్నెం శ్రీనివాస రెడ్డి కూడా తమ పార్టీ నుంచి వెళ్లిన వారేనని గుర్తు చేశారు. ఆలోచించుకోవాలంటూ ఆయనకు హితవు పలికారు. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్‌లపై పోరాడేది.. ప్రజల పక్షాన ఉండేది బీజేపీ మాత్రమేనని ఎంపీ స్పష్టం చేశారు. తమ పార్టీలో కొత్త పాత అనేది ఏమీలేదని కుండబద్దలు కొట్టారాయన. కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపిస్తే.. దేశంలో 6202వ పార్టీ అవుతుందన్నారు. ఎవరు కొత్త పార్టీ పెట్టిన తాము స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ఒక నటుడు సినిమాకు టికెట్ల ధర పెంచి మరో నటుడికి పెంచకపోతే అది పక్షపాతం అవుతుందన్నారు. అందరికీ ఒకటే రూల్ ఉండాలి.. అన్ని సినిమాలకు ఒకటే రూల్ ఉండాలని రఘునందన్ తెలిపారు.



# సీఎం కప్-2025 పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, జనవరి 7 :** సీఎం కప్–2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, సోనీబాల తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి, 28 నుంచి31 వరకు మండలస్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి. మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.

# అమెరికాలో చట్టవిరుద్ధ పనులు చేయకండి

### అది మీ వీసాపై ప్రభావం చూపుతుంది

### భారతీయ విద్యార్థులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక



**న్యూఢిల్లీ, జనవరి 7:** ఇండియాపై అమెరికా కక్ష కట్టినట్లే ఉంది. ఇటీవల అగ్రరాజ్యం వ్యవహరిస్తోన్న తీరు చూస్తుంటే అట్లే అనిపిస్తోంది. ఒకవైపు సుంకాల పేరుతో ఇండియాపై ట్రంప్ ఇష్టారీతిన టారిఫ్స్ విధిస్తుంటే.. మ–రోవైపు భారతీయ విద్యార్థులపై అమెరికా కఠిన ఆంక్షలు విధిస్తుంది. తాజాగా మరోసారి ఇండియన్ స్టూడెంట్స్‌కు అమెరికా వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికాలో చదువుతున్న భారతీయ విద్యార్థులు ఏదైనా ఉల్లంఘనలకు పాల్పడితే దేశ బహిష్కరణకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. అమెరికాలోకి ప్రవేశించడం ఒక హక్కు కాదని.. వీసా హోల్డర్లందరూ స్థానిక చట్టాలు, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెప్పింది. 'యుఎస్ చట్టాలను ఉల్లంఘించడం మీ స్టూడెంట్ వీసాపై తీవ్ర పరిణామాలు చూపించవచ్చు. రూల్స్ బ్రేక్ చేసి అరెస్ట్ అయినా, ఏదైనా చట్టాలను ఉల్లంఘించినా మీ వీసా రద్దు కావొచ్చు. దేశం నుంచి మిమ్మల్ని బహిష్కరించవచ్చు. అలాగే.. భవిష్యత్తులో యుఎస్ వీసాలకు మీరు అనర్హులుగా మారవచ్చు. నియమాలను పాటిస్తూ మీ ప్రయాణాన్ని ప్రమాదంలో పడేయకండి. యుఎస్ వీసా అనేది ఒక ప్రత్యేక హక్కు, పూర్తి హక్కు కాదు' అని యుఎస్ ఎంబసీ పేర్కొంది. అమెరికాలో ఉన్న సమయంలో విద్యార్థులు జాగ్రత్తగా, బాధ్యతాయు–తంగా ఉండాలని సూచించింది. ట్రంప్ రెండో అమెరికా పగ్గాలు చేపట్టాక కీలక మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో స్టూడెంట్ వీసా ఒకటి. స్టూడెంట్ వీసా ఫీజులను భారీగా పెంచడం, తప్పనిసరి సోషల్ మీడియా తనిఖీ వంటి కఠిన ఆంక్షలు విధించారు. ట్రంప్ పరిపాలన ఆంక్షలతో స్టూడెంట్స్ అమెరికా వెళ్లడం కష్టతరంగా మారింది.





# ఉర్దూ వర్సిటీ భూములకు నోటీసులపై బండి సంజయ్ ఫైర్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మౌలానా ఉర్దూ యూనివర్శిటీ లోని 50 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని నోటీసుల్లో కలెక్టర్ పేర్కొనడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. వేల కోట్ల రూపాయల విలువైన వర్శిటీ భూములను అమ్మి దోచుకోవాలనుకుంటున్నారా? కనీస సౌకర్యాలు కల్పించడం చేతగాని ప్రభుత్వం విద్యా సంస్థల భూములను అమ్ముకోవాలనుకుంటోందని ఆరోపించారు. విద్యా సంస్థల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ సర్కార్ కు అల్టిమేటం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అన్యాక్రాంతమైన అనేక ప్రభుత్వ భూములున్నాయి. పాతబస్తీలో సల్కం చెరువును కబ్జా చేసి విద్యా వ్యాపారం చేస్తున్న ఒవైసీపై చర్యలేవి? వాటిని స్వాధీనం చేసుకుని ప్రజోపయోగ అవసరాలకు ఎందుకు ఉపయోగించడం లేదు. విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడే వర్శిటీల, విద్యా సంస్థల భూములపై కన్నేయడం సిగ్గు చేటని అన్నారు. తక్షణమే సర్కార్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

# ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు

### పుదుచ్చేరి, తమిళనాడుకు ఉత్తమ్ నియామకం



**న్యూఢిల్లీ, జనవరి 7:** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలకు సీనియర్ పరిశీలకులను ఏఐసీసీ బుధవారం నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు–పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్‌కు ఈ పరిశీలకులను నియమించింది. ఈ నియమకాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ పరిశీలకుడిగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పర్యవేక్షణకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులను నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్టాల్లో్ త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అస్సాం ఎన్నికల పరిశీలకులుగా భూపేష్ భగేల్, డీకే శివకుమార్, బంధు టిర్కి, కేరళకు సచిన్ పైలెట్, కేజె జార్జ్, ఇమ్రాన్, కన్హయ్య కుమార్, తమిళనాడు, పుదుచ్చేరికి పరిశీలకులుగా ముఖుల్ వాస్కి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజి మహ్మద్ నిజాముద్దీన్.. పశ్చిమ బెంగాల్‌కు సుదీప్ రాయ్ భర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్, ప్రకాష్ జోషిని నియమించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శ కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. అస్సాం రాష్ట్రానికి మాజీ సీఎం భూపేష్ బఘేల్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బంధు తిర్కీ ఏఐసీసీ సీనియర్ పరిశీలకులుగా నియమితులయ్యారు. కేరళ పరిశీలకులుగా రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్, కేజే జార్జ్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢి, కన్హయ్య కుమార్ నియమితులయ్యారు. తమిళనాడు, పుదుచ్చేరి పరిశీలకులుగా ముకుల్ వాస్నిక్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజీ మె?హమ్మద్ నిజాముద్దీన్ పరిశీలకులుగా ఉంటారు. పశ్చిమబెంగాల్‌కు సుదీప్ రాయ్ బర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్ పరిశీలకులుగా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ వ్యూహాలను అమలు చేయడం, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారానికి సమన్వయం చేయడంలో సీనియర్ పర్యవేక్షకులు కీలక పాత్ర పోషించనున్నారు.

# డ్రగ్స్ పార్టీపై పోలీసుల దాడి

### పట్టుబడ్డ వారిలో ఏఆర్ కానిస్టేబుల్

**హైదరాబాద్,జనవరి7:** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ పార్టీ జరుగుతుందన్న పక్కా సమాచారంతో ఈగల్ టీమ్ సోదాలు నిర్వహించింది. కొండాపూర్ మసీద్‌బండ సమీపంలో ఉన్న కోవే స్టేస్‌లో కొందరు వ్యక్తులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు తెలియడంతో ఈగల్ టీమ్ ఆకస్మిక దాడి చేసింది. సోదాల సమయంలో.. అక్కడ మద్యం సేవిస్తున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారికి డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించగా.. ఏడుగురిలో ఐదుగురికి గంజాయి పాజిటివ్ వచ్చింది. వీరిలో హైదరాబాద్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కూడా ఉండటం గమనార్హం. పట్టుబడిన వారిలో నలుగురు స్నేహితులు ఉన్నారు. వారంతా 2019లో హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తి చేశారు. గతంలో ఓ స్నేహితుడి పెళ్లి వేడుకకు వెళ్లిన సమయంలో వీరు మొదటిసారి డ్రగ్స్ రుచి చూశారు. ఆ సరదా.. కాలక్రమేణా వ్యసనంగా మారింది. అప్పటి నుంచి ఈ నలుగురూ తరచూ ఒకచోట చేరి డ్రగ్స్ సేవించడం అలవాటుగా మార్చుకున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వారికి డ్రగ్స్ ఎక్కడి నుంచి సరఫరా అవుతుందనే కోణంలో విచారణ వేగవంతం చేశారు.





సంపాదకీయం

# ప్రపంచ మనుగడకు సవాల్‌గా ట్రంప్!

అమెరికా ఇతర దేశాల మీద దాడిచేస్తే...కారణాలు ఉంటాయి. కానీ ఇతర దేశాలు దాడి చేస్తే అది తప్పంటాడు. ఎవరి కారణాలు వారికి ఉంటాయి. అయితే ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక టెంపరితనం పెరిగింది. ప్రపంచంలో పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తున్నారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష కనిపిస్తోంది. తన కనుసన్నల్లో అన్ని దేశాలు నడవాలన్న నిరంకుశ రాజరికం కనిపిస్తోంది. ఏ దేశం కూడా తన కనుసన్నల్లోనే నడవాలను హుంకరిస్తున్నారు. పన్నుల టారిఫ్‌లతో విరుచుకు పడుతున్నారు. మొత్తంగా రెండురకాలుగా ట్రంప్ ప్రపంచాన్ని గిప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. చెప్పినట్లు వింటే టారిఫ్‌ల బాదుడు ఉండదు. చెప్పినట్లు వినకుంటే టారిఫ్‌లు విధిస్తున్నారు. ఈ క్రమంలో చైనా,భారత్ వంటి దేశాలపై పన్నులతో విరుచుకు పడుతున్నారు. ఇలా కాని పక్షంలో బడిత ఉన్నోడిదే బర్రె అనే సామెతలో వెనిజువెలా లాంటి దేశాలపై సైనిక దాడికి దిగుతున్నాడు. ఇప్పటికే ఇరాన్, ఖతార్, సిరియాలపై విరుచుకుపడి బాంబులు వేశారు. వెనెజువెలాను తామే పాలిస్తామని చెప్పడం ఏరకమైన న్యాయం అన్నది అర్థం కాదు. ప్రపంచంలో సైనిక పాటవశక్తి ఉంటే ఏ దేశం మీదయినా దాడి చేయవచ్చా అన్న సందేహాలు వస్తున్నాయి. అలా అయితే మన దేశం నుంచి విడిపోయిన పాక్, బంగ్లా దేశ్‌లపై మనం కూడా దాడి చేసి భారత్‌లో కలిపేసుకుని, అఖండ భారత్ కలను సాకారం చేసుకోవచ్చు. అందుకు కొన్నిదేశాల మద్దతు అంటే, అమెరికాను ఎదిరించే దేశాల మద్దతు కూడగడితే చాలన్నమాట. భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాక్‌కు బుద్ధి చెప్పేందుకు దాడి చేస్తే అడ్డుకోవాలని ట్రంప్ చూశారు. తానే పాక్, భారత్ యుద్ధాన్ని ఆపానని అంటాడు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం వద్దని పెత్తనం చెలాయిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయవద్దని అంటాడు. ఇలా ట్రంప్ తన తలకెక్కిన అహంకారంతో వ్యవహరి స్తున్నాడు. నిజానికి ఇప్పుడు భారత్ బంగ్లాదేశ్‌పై దాడి చేయాలి. అక్కడ మైనార్టీ హిందువులను ఊచకోత కోస్తున్నందుకు కలగచేసుకోవాలి. కానీ ఇది అంతర్జాతీయ సమస్య అవుతుంది. అదే అమెరికా వెనెజువెలాపై దాడిచేసి, ఆ దేశ అధ్యక్షుడిని పట్టుకుని వెళితే ఏ దేశం కూడా అడ్డుకోలేక పోయింది. దీంతో లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. జనవరి మూడవ తేదీన రాజధాని కారకాస్ పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి ఏకంగా అ÷-ఎరికాకే తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. అంతర్జాతీయ సంస్థలు ఏం చేస్తున్నాయో తెలియడం లేదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను కూడా బెదిరించాడు. అయితే అంతర్జాతీయంగా వస్తున్న సమాచారం మేరకు . వెనిజులాలోని చమురు నిక్షేపాలను ఆక్రమించుకోవడం అమెరికా ఎత్తుగడగా ఉంది.. అమెరికా చర్యను ఐరాస ఖండించింది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనే అంశాలు ఎలా ఉన్నా ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాల్సిన అవసరం మాత్రం ఉంది. దీనిపై ప్రపంచ దేశాలను కూడాగట్టాల్సి ఉంది. ముదురో అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణించారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ కూడా యూదుల మారణకాండకు పాల్పడ్డాడు. నరమేధం సృష్టించాడు. గ్యాస్ ఛాంబర్‌లు పెట్టి లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాడు. అనేక దేశాలను ఆక్రమించుకుంటూ పోయినా ప్రజాస్వామిక ముసుగు వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు. అప్పట్లో అమెరికా ఆయుధాలు కూడా అందించింది. అయితే రష్యా అధినేత స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించిన తరవాతనే హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇండియాలో కూడా బ్రిటిషర్లు ఇలాగే వ్యవహరించాలరు. అంతకు ముందు మొగలులు కూడా దాడులు చేసి హిందూ ఆలయాలను ధ్వంసం చేసి ప్రజలను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. తెలంగాణలో నైజాం నిరంకుశ రజాకార్లు కూడా ప్రజలను ఊచకోత కోశారు. ఇవన్నీ కూడా హిట్లర్‌ను మించి జరిగాయి. కాశ్మీర్‌లో మారణహోమం చూశాం. మతమార్పిళ్లు చూశాం. ఊచకోతలు చూశాం. ఇకపోతే దేశాన్ని ముక్కలు చేసేలా బ్రిటిషర్లు కుట్రలు చేశారు. అయితే ఇప్పుడు ప్రపంచ వ్యవస్థ మారంది. ఆధునిక ప్రపంచంలో ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడిని, ఇప్పుడు వెనిజువెలాపై అమెరికా దాడిని చూస్తున్నాం. ఈ రెండు దేశాలు సైనికంగా బలంగా ఉండడంతో తమను ఎవరేమీ చేయలేరన్న ధీమాతో దాడులకు తెగించారు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతిసూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించడం చూస్తున్నాం. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని దాడులు చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో అన్నది ప్రపంచ దేశాలు ఆలోచించాల్సి ఉంది. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరనేదే కాలమే చెప్పాలి. తమ తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. ట్రంప్ సామ్రాజ్య విస్తరణ కాంక్ష వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. అది కూడా త్వరలోనే స్వాధీనం చేసుకునేదాకా వదిలేట్టుగా లేడు. కెనడాను కూడా ఇలాగే బెదరించాడు. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదం ముదరితే మళ్లీ బ్రిటిష్ తరహా సామ్రాజ్యం అమెరికా ప్రారంభిస్తుందా అన్న ఆందోళన కలుగుతోంది.

# కేంద్ర బడ్జెట్‌పై సందిగ్ధం

- ఫిబ్రవరి 1న ఆదివారం కావడంతో కొంత చర్చ
- త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం




**న్యూఢిల్లీ, జనవరి 7:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశపెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా? అనే చర్చ జరుగుతోంది. అలా కానట్లయితే 2న ప్రవేశ పెట్టే అవకాశం కూడా ఉంటుంది. అయితే దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. తొలిసారిగా 2016లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్‌ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లోనూబడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టారు. 2020లో కరోనా సమయంలోనూ, అంతకు ముందు 2012 మే 13న ఆదివారం పార్లమెంట్ సమావేశం జరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు. గతంలో కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరిరోజున సమర్పించేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమయ్యేది. దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ప్రభుత్వ ఖర్చుల కోసం కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను ఉపసంహరించు కునేందుకు వీలుగా పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్'ను ఆమోదించాల్సి వచ్చేది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు శాఖాపరమైన డిమాండ్లను వివరంగా పరిశీలించిన తరువాత, మిగిలిన సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఆమెదించే వారు. ఇది తీవ్ర జాప్యాలకు దారితీస్తుండటంతో.. దీన్ని నివారించేందుకు 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద పక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది. ఈక ÷-రమంలో ఈ యేడాది కూడా ఫిబ్రవరి 1ననే బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అభ్యంతరం ఉండకపోవచ్చు. ఇకపోతే ఇప్పటికే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడస్జెట్ కసరత్తు మొదలు పెట్టారు. వివిధ శాఖలనుంచి నివేదికలు తెప్పించుకున్నారు.



# ఢిల్లీలో కాలుష్యానికి తోడు చలి తీవ్రత

**న్యూఢిల్లీ, జనవరి 7:** ఢిల్లీలో గాలి నాణ్యతలు పడిపోయాయి. చలి తీవ్రత కూడా పెరిగింది. బుధవారం ఉదయం, మధ్యాహ్నం దట్టమైన పొగమంచు కురవడంతో భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ని జారీ చేసింది. బుధవారం ఉదయం ఢిల్లీలో ఎక్యూఐ 336 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వెరీ పూర్ కేటగిరీలో వర్గీకరించింది. నెహ్రూనగర్‌లో ఎక్యూఐ 360 స్థాయిలు నమోదయ్యాయి. 21 పర్యవేక్షణా కేంద్రాల్లో ఎక్యూఐ స్థాయిలు వెరీ పూర్, 14 కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయని సిపిసిబి పేర్కొంది.

# ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు

అవేవీ పట్టించుకోకుండా భారత్ భద్రతపై దృష్టి • విదేశాంగమంత్రి జైశంకర్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ, జనవరి 7:** పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడంపై విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. లక్సెంబర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాయం చేయాలనుకునే వారితో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. అదే.. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే మాత్రం వాటికి అలాగే సమాధానం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలు దేనిని ఏమేరకు ప్రభావితం చేస్తాయో చెప్పడం కష్టమన్నారు. ఆలోచన లేకుండా ఎక్కడో దూరంగా కూర్చొన్నవారు.. ఉచిత సలహాలు ఇస్తున్నారని, అవి కొన్నిసార్లు స్వార్థంగా, నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు తమ స్వార్థం కోసం మాత్రమే పని చేస్తున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై పలు దేశాలు భారత్‌కు సలహాలు ఇచ్చాయన్నారు. కానీ అవేవీ పట్టించుకోకుండా దేశ భద్రత కోసం భారత్ ముందుకుసాగిందన్నారు.

# గ్రీన్‌ల్యాండ్ స్వాధీనానికి ఎత్తుగడలు

పావులు కదుపుతున్న ట్రంప్





**వాషింగ్టన్, జనవరి 7:** వెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్బంధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన ఎంపికలపై అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం చర్చిస్తోందని వైట్‌హౌస్ మంగళవారం ప్రకటించింది. లక్ష్యాన్ని సాధించేందుకు 'మిలటరీ'ని ప్రయోగించడాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను అడ్డుకునేందుకు గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అమెరికా జాతీయ భద్రతా ప్రాధాన్యతగా ట్రంప్ భావిస్తున్నారని జాతీయ మీడియా ప్రశ్నలకు ప్రతిస్పందనగా వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునే మార్గాల గురించి ఓవల్ కార్యాలయంలో చర్చలు కొనసాగుతున్నాయని మరియు సలహాదారులు వివిధ మార్గాలపై చర్చిస్తున్నారని అమెరికా సీనియర్ అధికారి తెలిపారు. గ్రీన్‌ల్యాండ్‌కు మద్దతుగా నాటో నేతలు చేసిన ప్రకటనలపై ట్రంప్ భయపడటం లేదని అన్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా కొనుగోలు చేయడం లేదా ఆ భూభాగంతో స్వేచ్ఛా అనుబంధ ఒప్పందం (సిఒఎఫ్ఎ) ఏర్పరుచుకోవడం కూడా ఉందని పేరు వెల్లడించేందుకు నిరాకరించిన ఒక అధికారి తెలిపారు. సిఒఎఫ్ఐ ఒప్పందం గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికాలో భాగం చేయాలనే ట్రంప్ లక్ష్యాన్ని నెరవేరుస్తుందని అన్నారు. వెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్బంధించిన అనంతరం గ్రీన్‌ల్యాండ్‌పై సుమారు రెండు నెలల్లో నిర్ణయం ప్రకటిస్తానని ట్రంప్ ఆదివారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

# ఉగ్రవాదులకు అడ్డాగా పాక్

పాకిస్థాన్‌లో లష్కరే, హమాస్ నాయకుల సమావేశం

సంచలన వీడియో వైరల్



**ఇస్లామాబాద్:** ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన పాకిస్థాన్ నైజం మరోసారి బయటపడింది. ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబా, హమాస్ నేతలు ఇటీవల పాకిస్థాన్‌లోని గుజ్రాన్‌వాలాలో సమావేశమయ్యారు. పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్ (పీఎంఎంఎల్) నిర్వహించిన ఈ సమావేశంలో హమాస్ సీనియర్ కమాండర్ నాజీ జహీర్ హాజరయ్యాడు. లష్కరే కమాండర్ రషీద్‌అలీ సంధుతో భేటీ అయ్యాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అమెరికా నిషేధించిన రెండు ఉగ్రవాద సంస్థలు ఒకేచోట సమావేశం కావడం సంచలనవుతుండగా, రెండు ఉగ్రవాద గ్రూపుల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడమే ముఖ్య ఉద్దేశంగా ఈ సమావేశం జరిగినట్టు తెలుస్తోంది. అమెరికా నిషేధించిన రెండు ఉగ్రవాద సంస్థలు ఒకేచోట సమావేశం కావడం సంచలనవుతుండగా, రెండు ఉగ్రవాద గ్రూపుల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడమే ముఖ్య ఉద్దేశంగా ఈ సమావేశం జరిగినట్టు తెలుస్తోంది.

## పాకిస్థాన్‌తో జహీర్ సంబంధాలు

పాకిస్థాన్‌తో నాజీ జహీర్‌కు ఉన్న సంబంధాలు కొత్తవి కావు. 2025లో ఆయన పలువురు హమాస్ నేతలతో కలిసి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) వెళ్లాడు. ఇది పహల్గాం ఉగ్రదాడికి ముందు జరిగింది. పీఓకే పర్యటన సందర్భంగా భారత వ్యతిరేక ర్యాలీలో లష్కరే తొయిబా, జైషే మొహమ్మద్ కమాండర్లతో కలిసి జహీర్ పాల్గొన్నాడు. 2024 జనవరిలో కరాచీని జహీర్ సందర్శించాడు. 2024 ఏప్రిల్‌లో ఇస్లామాబాద్ పర్యటించాడు. ఇస్లామాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ సన్మానం అందుకున్నాడు. ఇవేకాకుండా, 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో హమాస్ ఉగ్రదాడి జరిపిన తర్వాత వారం రోజులకు నాజీ జహీర్ పాకిస్థాన్‌కు వెళ్లాడు. జమియత్ ఉలేమా-ఇ-ఇస్లాం అధిపతి మౌలానా ఫజల్ ఉర్ రెహ్మాన్‌ను కలిశాడు.

# గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

మొదటి పేజీ తరువాయి

సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదన్నారు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారని సూచించారు. ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుందని చంద్రబాబు అన్నారు.. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు. సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం అన్నారు.




రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం అని సీఎం అన్నారు. వైఎస్ జగన్ పాలనలో జరిగిన వివిధ అక్రమాలపై విచారణకు సుదీర్ఘ సమయం పడుతుంది.. దీనికి సుమారు 30 సంవత్సరాలు పట్టే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. జగన్ అక్రమాలు ఒకటి, రెండు కాదు.. ఆయన పాలనలో వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చేశారని వ్యాఖ్యానించారు.. అయితే, ఈ కేసులను విచారిస్తూ కాలయాపన చేయలేం అని స్పష్టం చేశారు చంద్రబాబు.. 2019లో ప్రభుత్వం మారిన నాటి నుంచి పోలవరం ప్రాజెక్టుకు అన్ని నష్టాలే జరిగాయి.. ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ కాపాడుకోవడానికి కనీస జాగ్రత్తలు తీసుకోలేకపోయారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.. ఆరు సంవత్సరాల కంటే ముందే ప్రారంభం కావాల్సిన ప్రాజెక్ట్ గత ప్రభుత్వ తప్పిదాలతో మరొక 6 ఏళ్లు ఆలస్యం అవుతుందన్న ఆయన.. బట్రెస్ డ్యామ్ పూర్తయ్యింది.. గ్యాప్ 1 జూన్ కి పూర్తి కావాలని లక్ష్యం పెట్టుకున్నాం.. గ్యాప్ 2 పనులు 2027 జూన్ నాటికి పూర్తి అవుతాయి.. 41.15 మీటర్ల వరకు ప్రాజెక్ట్ జనవరి 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం అని వెల్లడించారు. మరోవైపు, ప్రాజెక్టులపై అన్యాయం జరుగుతుందని పర్యటనలు చేస్తే నన్ను గతంలో అరెస్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు చంద్రబాబు.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాకంటే గౌరవం పొందినవాళ్లు లేరన్నారు చంద్రబాబు.. ఇంకుడు గుంతలు తవ్విస్తే నన్ను ఎగతాళి చేశారు.. కానీ, గ్రౌండ్ వాటర్ రీచార్జ్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాం.. ఇపుడు గ్రౌండ్ వాటర్ పెరగం చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు.. భూమినే జలాశయంగా చేసుకోవాలి అని సూచించారు.. రైతుల ఆత్మహత్యల మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ఆత్మహత్య చేసుకోవడం కరెక్ట్ కాదు. సమస్యలను తగిన విధంగా పరిష్కరించడం అవసరమని అన్నారు సీఎం చంద్రబాబు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జగన్ ఐదేళ్ల కాలయాపనతో రాజధానికి గ్రహణం : లోకేశ్

**విశాఖను వాణిజ్యనగరంగా అభివృద్ధి చేస్తున్నాం**

**అభివృద్ధి కోసమే తక్కువ ధరలకు భూములిచ్చాం**

**యువతకు ఉద్యోగాల కల్పన కూడా మా లక్ష్యం**

**మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్ స్పష్టం**



**విశాఖపట్నం :** అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేక పోయిందని ఏపీ ఐటిశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మూడు రాజధానులంటూ ఐదేళ్ల కాలయాపన కారణంగా రాజధాని లేకుండా చేశారని అన్నారు. భూములు ఇచ్చిన రైతులను ఆగం చేశారని మండిపడ్డారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం అని అన్నారు.. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలంటే పెట్టుబడులను ఆకర్శించాల్సి ఉందన్నారు. అనేక కంపెనీలు పోటీపడి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్థిక రాజధాని విశాఖే కాబట్టి ఇక్కడ అభివృద్ధిపై ఫోకస్ పెట్టామని అన్నారు. అలాగే ఇక్కడ పెద్ద ఎత్తున ఐటి కంపెనీలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అందుకే ఇక్కడకి పెట్టబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం అని వివరించారు. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం అని లోకేశ్ స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీసుకెళ్తే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు.. చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. అందుకే పనుల్లో వేగం పెంచామని, అభివృద్ధిలో దూసుకు పోతున్నామని తెలిపారు. ఎపిని అగ్రభాగాన నిలబెట్టే క్రమంలో రాజీపడబోమని స్పష్టం చేశారు.

## విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ దుష్ప్రచారం

**విశాఖపట్నం :** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ స్టీల్ ప్లాంట్ భూములు విషయంలో ఎవరైనా స్టేట్‌మెంట్ ఇచ్చారా? అని విలేకర్లను ఆయన సూటిగా ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ భూములను వాటి అవసరాలకు తప్ప, మరే ఇతర అవసరాలకు వినియోగించ లేదని.. వినియోగించబోమని ఆయన స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడవాలని.. అందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపు నిచ్చారు. బుధవారం విశాఖపట్నంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిచ్చారు. భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ కోసం ఎవరూ పోరాటాలు చేయడం లేదని లోకేశ్ పేర్కొన్నారు. ఎర్ర బస్సు రాని ప్రాంతానికి ఎయిర్ పోర్టు ఎందుకని గతంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో జీఎంఆర్‌కు ఇచ్చిన భూములను వెనక్కి తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ ఆ భూములను జీఎంఆర్‌కు కేటాయించామని వివరించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ క్రెడిట్ కావాలంటే తీసుకోవచ్చంటూ వైసీపీ వాళ్లకు లోకేశ్ సూచించారు. చిత్తూరు జిల్లా నుంచి అమర్ రాజా బ్యాటరీస్ వెళ్లగొట్టిడం, పీపీలు రద్దు, పలు కంపెనీలను రాష్ట్రం నుంచి పంపేయడం, ఆఫీస్ అద్దాలు పగలగొట్టడం వంటి సంఘటనల క్రెడిట్ అంతా వైసీపీకే దక్కుతుందని లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒకటి రెండు నెలల్లో విశాఖపట్నం వేదికగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభమవుతాయని లోకేశ్ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టు కనెక్టింగ్ రోడ్లపై దృష్టి సారించామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క 108 వాహనం ఆగలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చాలా 108 వాహనాలు ఆగిపోయాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఉద్యోగాలు కల్పించడానికే తక్కువ ధరలకు భూములు కేటాయిస్తున్నామని.. అది కూడా సామర్థ్యం ఉన్న కంపెనీలకే ఇస్తున్నామని లోకేశ్ వివరించారు. గత ఐదేళ్లలో వైసీపీ చేయలేని పని తాము ఇప్పుడు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు తీసుకు వస్తున్నామని తెలిపారు. రాజకీయ లబ్ది పొందటానికి కొంత మంది జల వివాదం చేస్తున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020లో అధికారంలో ఎవరున్నారని జలవివాదంపై ప్రశ్న అడిగిన విలేకర్లను లోకేశ్ నిలదీశారు.

## ప్రేమ పేరుతో బాలికపై అత్యాచారం

**విజయవాడ :** జిల్లాలోని చందర్లపాడు మండలం విపరింతలపాడులో ఒక మైనర్ బాలికపై అత్యాచారం జరిగింది. ప్రేమ పేరుతో అదే గ్రామానికి చెందిన జాషువా(21) అనే యువకుడు బాలికను మోసం చేశాడు. 14 ఏళ్ల మైనర్ బాలిక.. పక్క గ్రామంలో ప్రభుత్వ వసతీ గృహంలో ఉంటూ జడ్పీహెచ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. క్రిస్మస్ పండుగ సందర్భంగా సెలవులకు స్వగ్రామానికి వచ్చింది. అదే గ్రామంలో ఉంటున్న జాషువా అనే యువకుడు బాలికను ప్రేమిస్తున్నానంటూ మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు. డిసెంబర్ 26న బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో చూసి అత్యాచారం చేశాడు. అనంతరం ఈ విషయం ఎవరికి చెప్పినా ఇద్దరు కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తా అని బెదిరించాడు. బాలిక ఆనారోగ్యంగా ఉండటంతో ఆమె తల్లి ఏం జరిగిందని ప్రశ్నించగా అసలు విషయం చెప్పింది. తల్లిదండ్రులు గ్రామ పెద్దలను ఆశ్రయించగా అక్కడ రాజీ కుదరకపోవడంతో బుధవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని నిందితుడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం

**మరో నలుగురిని విచారించేందుకు అనుమతి**

**విజయవాడ :** గత కొన్ని నెలల నుంచి సంచలనంగా మారిన విజయవాడ నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే పలువురుని విచారించిన ఎక్సైజ్ కోర్టు తాజాగా మరో నలుగురిని విచారించేందుకు అనుమతినిచ్చింది. అన్నమయ్య జిల్లా ములకలచెరువు, విజయవాడ కేంద్రంగా వెలుగు చూసిన నకిలీ మద్యం రాకెట్‌లో ప్రధాన నిందితులకు సహకరించిన వారిని పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. తాజాగా నకిలీ మద్యం కేసులో బాలాజీ , తలారి రంగయ్య , సుదర్శన్ , ప్రసాద్ లను శుక్రవారం నుంచి సోమవారం వరకు కస్టడీకి ఎక్సైజ్ కోర్టు అనుమతినిచ్చింది. నిందితుల నుంచి మరింత కీలక సమాచారాన్ని సేకరించాల్సిన అవసరం ఉందని భావించిన ఎక్సైజ్ కోర్టు.. పోలీసుల విజ్ఞప్తి మేరకు ఈ కస్టడీని అనుమతించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన సోదరుడు జోగి రాములను పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. తాజాగా మరో నలుగురి కస్టడీ ద్వారా నకిలీ మద్యం కేసులో మరిన్ని కీలక అధారాలు లభిస్తాయని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు.

## పోలవరం 87శాతం పనులు పూర్తి

**అధికారులతో కలిసి పనులు పరిశీలన**

**మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశం**

**పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన చంద్రబాబు**

**అమరావతి :** పోలవరం ప్రాజెక్టులో 87 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని.. గడువులోగా మిగిలిన పనులన్ని పూర్తి చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎడమ కాలువ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. కుడి కాలువ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు సైతం నీరు వెళ్లేలా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. ఏరియల్ సర్వే చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణ పనులపై ఉన్నతాధికారుల నుంచి ఆయన ఆరా తీశారు. అనంతరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. నిర్వాసితుల పునరావాసంతోపాటు ఆర్ అండ్ ఆర్ పనులపై దృష్టి కేంద్రీకరించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మే మొదటి వారంలో మళ్లీ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను తనిఖీ చేస్తానని వారికి సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సమీక్ష అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు రాజమండ్రి నుంచి నేరుగా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రాత్రికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో చంద్రబాబు డిన్నర్ మీటింగ్ జరగనుంది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను అమిత్ షా దృష్టికి సీఎం తీసుకెళ్లనున్నారని తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వేగవంతం చేయడంతోపాటు.. ఈ ప్రాజెక్ట్ నిర్మించడం వల్ల తమకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయంటూ పలు రాష్ట్రాలు ఇప్పటికే న్యాయ స్థానాలను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిర్దేశిరచుకున్న లక్ష్యం కంటే ముందే పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కేంద్రాన్ని చంద్రబాబు కోరే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి అమిత్ షాతో ఈ భేటీ ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు.. విజయవాడకు బయలుదేరనున్నారు.

## అమరావతికి చట్టబద్ధత కల్పించండి..



**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించిన ఆయన, అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని ప్రధానంగా విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు పర్యటనను ముగించుకుని నేరుగా ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు, అమిత్ షాతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, అమరావతిని ఏపీ రాజధానిగా ఖరారు చేస్తూ పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టి చట్టబలం కల్పించాలని కోరారు. ఇలా చేయడం వల్ల రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని ఆయన వివరించారు. అలాగే, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన 'జీ-రామ్-జీ' పథకంలోని నిబంధనలపైనా చంద్రబాబు చర్చించారు. ఈ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాను 60:40 నిష్పత్తికి మార్చడం వల్ల, ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని, ఈ విషయంలో ప్రత్యామ్నాయ ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అందిస్తున్న సహకారానికి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే తరహా మద్దతును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై కూడా ఇరువురు నేతలు సమీక్షించుకున్నారు.

## అమరావతిలో రెండో విడత భూ సమీకరణ

మొదటి పేజీ తరువాయి

నుంచి ప్రభుత్వం సుమారు 16,666 ఎకరాలను సమీకరించనుంది. ఇందుకోసం ఈ రైతుల నుంచి అంగీకార పత్రాలను అధికారులు స్వీకరణ చేపట్టారు. ఈ ఏడు గ్రామాల రైతుల నుంచి స్వీకరించే భూమిని అంతర్జాతీయ క్రీడా పోటీల కోసం వినియోగిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇక్కడే ఒలంపిక్స్ నిర్వహణ కూడా జరుగుతుందని అన్నారు. రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూమిని త్వరగా అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా ప్రాంగణం పూర్తిచేయాలని సీఎం చెప్పారన్నారు. రైతుల కౌలు పెంచేందుకు సీఎం ప్రాథమికంగా అంగీకరించారని మంత్రి చెప్పారు. ఈ నెల 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయనున్నామని భూ సమీకరణ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు. గతంలో భూసమీకరణలో భాగంగా స్థానిక రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ఇప్పుడు కూడా రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ అడిగారని, సిఎం చంద్రబాబుతో ఈ విషయమై మాట్లాడానని



తెలిపారు. ముఖ్యమంత్రి దీనికి అంగీకరించారనీ, ఈ నెల 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయనున్నామని ప్రకటించారు. రూ.1.50 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయనున్నామన్నారు. రైతులు భూములపై తీసుకున్న రుణాలను గతంలో రూ.1.5 లక్షల వరకు మాఫీ చేశారని, ఇప్పుడు కూడా అలాంటి ప్రయత్నం జరగాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఆకాంక్షించారు. గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్ళడం, నిధులు విడుదల చేయవద్దని వరల్డ్ బ్యాంక్‌కు లేఖలు రాయడం వైసీపీకి అలవాటుగా మారిందన్నారు. గ్రామాల్లోని అంతర్గత నిర్మాణాలు, రోడ్‌లు, డ్రైన్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని శ్రావణ్ కుమార్ సూచించారు హరిశ్చంద్రపురం ఈనాం భూముల విషయంలోనూ నిర్ణయం తీసుకోవాలని, తాడికొండ నియోజకవర్గంలో ల్యాండ్ పూలింగ్ చేసిన 3 గ్రామాల్లో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజధాని నిర్మాణానికి అడ్డుపడిన జగన్‌కు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పారని శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆయన చేసిన అన్యాయంపై రైతులు నిరసన తెలిపారని చెప్పారు. ఆర్థికపరమైన అంశాల్లో కేంద్రాన్ని ఒప్పించి సీఎం చంద్రబాబు నిధులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అన్ని విధాలుగా ఆయన కృషి చేస్తున్నారని చెప్పారు. రాజధాని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని.. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

## సురక్షతమైన పౌష్టిక ఆహారం ప్రజలకు అందేలా పర్యవేక్షణ చేయాలని

● జిల్లా కలెక్టర్ . హైమావతి




**సిద్ధిపేట జనవరి 7( సమయం న్యూస్).:** బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సురక్షతమైన మంచి ఆహారాన్ని ప్రజలకు అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలలో పనిచేసే వంట వారికి, చిన్న పిల్లలకు ఆహారం అందించే అంగన్వాడి కార్యకర్తలకు దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనం అందించే వారికి, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సదస్సులను నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా గల హెూటల్స్, రెస్టారెంట్లు ఇతర ఆహర వ్యాపారులు విధిగా అనుమతులు పొంది నియమ నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించేలా పర్యవేక్షంచాలని ఆదేశించారు. తనిఖీలలో భాగంగా నిత్యవసర పాలు, నూనెలు ఇతర పదార్థాలు తప్పనిసరిగా క్షణ్ణంగా తనిఖీ చేసి వారి మీద శాఖ పరిరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారి ద్వారా ఇంకా ఎక్కువమందికీ అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆహారం చాలా ముఖ్య పాత్ర పోషిస్తున్నందున అధికారులు, ఆహార వ్యాపారులు ఇతర సంస్థలు నియమ నిబంధనలు పాటించి మంచి సురక్షతమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్టీవో రామ్మూర్తి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి పి. అమృత శ్రీ. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ఫుడ్ సేఫ్టీ అధికారి జయరాం, జిల్లా సంక్షమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశమే హద్దు.. అవకాశం వదలొద్దు

- పేటలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన డీఎస్పీ.



**నారాయణపేట, జనవరి,07(సమయం న్యూస్) :** విద్యార్థులు చదువు, క్రీడలను సమాన ప్రాధాన్యత ఇచ్చి ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలని నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య సూచించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీఎం కప్ 2025- 26 క్రీడా పోటీల సందర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో బుధవారం ఉదయం సీఎం కప్ టార్చ్ ర్యాలీని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివ రెడ్డి తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, చదువు కు కూడా చాలా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి వారిని అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా చేయడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కాగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ మినీ స్టేడియం నుంచి సత్య నారాయణ చౌరస్తా,పాత బస్టాండ్ సెంటర్ చౌక్ మీదుగా దామరగిద్ద కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్ శెట్టి, మార్కెట్ కమిటి డైరెక్టర్ శరణప్ప, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పీడీ గొడుగు నర్సిములు, వ్యాయామ ఉపాధ్యాయులు సాయి, అనంత సేన, బాల్ రాజ్, రమణ, రత్నయ్య, అక్తర్ పాషా, మైనార్టీ గురుకుల కళాశాల, బీసీ బాలికల జూనియర్ కళాశాల, స్థానిక క్రికెట్ అకాడమీ క్రికెటర్లు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా నియమాలు పాటించాలని తెలిపిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు.



**నారాయణపేట, జనవరి,07(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు వారి చాంబర్స్ లో రోడ్ సురక్ష అభియాన్-2026 గురించి కరపత్రం విడుదల చేయనైనది. ఇట్టి రోడ్డు భద్రతా వారోత్సవాలు ఈ నెల జనవరి 5 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమములో భాగంగా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బోయ శ్రీనివాసులు మరియు సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. సాయి మనోజ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి . అవినాష్, ట్రాఫిక్ ఎస్.ఐ. కృష్ణ చైతన్య హాజరయ్యారు. ఇట్టి సమావేశానికి హాజరైన వారితో జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రజలకు ఇట్టి వారోత్సవాలలో అవగాహన కల్పించాలని రహదారి భద్రత కార్యాచరణ పాటిస్తూ, రోడ్డు భద్రత ప్రాణాలను కాపాడుతుంది, అప్రమత్తతో మెలిగి ప్రమాదాలను నివారించాలని, అధిక వేగం తో వాహనాలను నడిపి ప్రాణాలను కోల్పోవద్దని, ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని , సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలను నడపరాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ బయటకు వెళ్లిన తమ కోసం తమ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారని గమనించాలని వీటిని గమనించి రోడ్డు పై వాహనాలను జాగ్రత్తగా నడిపి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పేర్కొన్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

● కలెక్టర్ పమేలా సత్పతి




**కరీం నగర్ జనవరి7( సమయం న్యూస్). :** మహిళలు తమ ఆత్మ గౌరవం కాపాడుకుంటూ అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుళ్లాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ కళాభారతిలో డెమోక్రటిక్ సంఘ ఆధ్వర్యంలో జిల్లాలోని పలువురు మహిళా వార్డు సభ్యులకు సన్మానం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా కలెక్టర్, డెమొక్రటిక్ సంఘ కో ఫౌండర్, సినీనటి రెజీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 10 ఏళ్లుగా రాష్ట్రంలో పనిచేస్తున్నానని.. మహిళా పాలకులు ఉన్నచోట ప్రజా సమస్యలు తగ్గుముఖం పడుతున్నట్లు పేర్కొన్నారు. ఫౌండేషన్ సాయంతో మహిళలు ఎన్నికల్లో పోటీ చేసే విజయం సాధించడం అభినందనీయమని.. భవిష్యత్తులో మరిన్ని ఆకాంక్షలు ఉన్నత లక్ష్యలతో ముందుకు సాగాలని సూచించారు. అందరితో గౌరవంగా మెలుగుతూ ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే మంచి పేరు దనంతట అదే వస్తుందని వివరించారు. తమ్ముడు, భర్త, తండ్రి, కుమారుడు చెప్పినట్లు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని మహిళా వార్డు సభ్యులకు సూచించారు. సినీ హీరోయిన్, డెమొక్రటిక్ సంఘ కోఫౌండర్ రెజీనా కసాండ్రా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళల్లో అసాధారణ శక్తి ఉంటుందని.. సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి మహిళల ఆలోచనలు విన్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంత మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ఈ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో 25 మంది మహిళలకు ప్రోత్సాహం అందించగా.. 18 మంది నామినేషన్ దాఖలు చేశారని.. ఇందులో 11 మంది మహిళలు వార్డు సభ్యులుగా ఎన్నికైనట్లు ఫౌండేషన్ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన ఆవిష్కరణలు జరగాలి



**కామారెడ్డి జనవరి7( సమయం న్యూస్). :** 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శిని మరియు ఇన్స్పైర్ మనక్ ప్రదర్శనలను నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అబ్దుల్ కలాం ప్రాంగణం విద్యానికేతన్ హై స్కూల్ నందు అంగరంగ వైభవంగా ప్రారంభించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు గౌరవ జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ గారు ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి గారు మరియు పలువురు నాయకులు అలాగే ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ రమేష్ గారు ఆర్జెడి సత్యనారాయణ గారు అతిథులుగా పాల్గొనడం జరిగింది ముందుగా స్వాగతం ఉపన్యాసం చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజుగారు మాట్లాడుతూ గత 15 రోజులుగా 27 కమిటీలలో ఉపాధ్యాయులను ప్రతి కమిటీకి గెజిటెడ్ అధికారిని కన్వీనర్ గా నియమించి ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా నిరంతరం సమీక్షస్తూ ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులందరూ కూడా సౌకర్యవంతమైన వాతావరణంలో తమ ప్రదర్శనలను ప్రదర్శించి ఉన్నతమైన ప్రదర్శనలను సౌత్ ఇండియా స్థాయికి చేరాలని ఆశీర్వదించడం జరిగింది తదనంతరం జిల్లా సైన్స్ అధికారి సిద్ధరామిరెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కామారెడ్డిలో జరగడానికి సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ కామారెడ్డి జిల్లాలో ఎక్కడా లేనివిధంగా గౌరవ జిల్లా కలెక్టర్ గారి సహాయంతో స్కై వాచ్ క్లబ్బులు ఇస్రో పర్యటనలు ఇన్నోవేషన్ల కొరకు ప్రోత్సాహకాలు వంటి వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నామని దీని ద్వారా విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల జిజ్ఞాస పెరుగుతుందని తెలిపినారు. అలాగే విద్యాశాఖ తరపున చేస్తున్న ప్రయత్నాలకు జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అందిస్తూ సైన్స్ రంగంలో మన జిల్లా వాసులు ముందుకు వెళ్లడానికి సహకరిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించడంలో సైన్స్ ఫెయిర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. చిన్న వయసులోనే పరిశోధనాత్మక ఆలోచనలు అలవడితే భవిష్యత్తులో దేశ అభివృద్ధికి బలమైన పునాది పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నమూనాలు ప్రశంసనీయమని, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని తెలిపారు. ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో కొత్త ఆవిష్కరణలకు ప్రేరణనిచ్చి, భవిష్యత్తు శాస్త్రవేత్తలను తయారు చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ గారు మాట్లాడుతూ పూర్వ విద్యా విధానం కన్నా విద్యావ్యవస్థ బలపడాలంటే తప్పక నూతన వరబడెలైనటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు శాస్త్ర సాంకేతిక రంగాలలో సాటిలైట్ టెక్నాలజీ హైడ్రోజన్ ఎనర్జీ వంటి నూతన విధానాలకు ప్రేరణ కల్పించే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని అలాంటి ఆవిష్కరణలనే విద్యార్థులు చేసేలా ప్రోత్సహించాలని అప్పుడే నూతన భారతం నిర్మితమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులలో సృజనాత్మకత ప్రతి ఒక్క విద్యార్థుల్లోనూ ఉంటుందని దానిని వెలికి తీసి సరైన మార్గంలో వారికి మార్గ నిర్దేశం చేయడమే సైన్స్ ఉపాధ్యాయులుగా కర్తవమని గౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ రెడ్డి గారు ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది ప్రభుత్వ ముఖ్య సలహాదారు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని గౌరవ ముఖ్యమంత్రి గారు తన వద్దనే శాఖను ఉంచుకోవడం విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రాధాన్యతను తెలియపరుస్తుందని తెలియజేశారు తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే మిడ్ డే మిల్ చార్జీలు 40% మరియు కాస్మెటిక్స్ చార్జీలు 200 శాతం పెంచిందని ఇందుకు తమ సలహాలను గౌరవ ముఖ్యమంత్రి తీసుకున్న విషయాన్ని ముఖ్యమంత్రి గారి మాటలను వేదికకు వినిపించడం తో విద్యార్థులు ఉపాధ్యాయులు హర్షద్వానాలను వ్యక్తపరిచారు తర్వాత మాట్లాడిన పెద్దలు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు తన చదువుకున్న పాఠశాల నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలను ఎస్డీఎఫ్ నిధుల నుండి ప్రత్యేకంగా కేటాయించబడినవని వచ్చే విద్యా సంవత్సరానికల్లా నూతన ప్రాంగణాన్ని బాలుర ఉన్నత పాఠశాల కామారెడ్డి నందు నిర్వహించుకోబోతున్నామని తెలియజేసినారు అలాగే తన జన్మస్థలమైనటువంటి మాచారెడ్డి మండలం నుండి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కేవలం విద్యా రంగంలోనే కాక సహ పాఠ్యాంశ కార్యక్రమాలలో ముఖ్యంగా నృత్య ప్రదర్శనలలో బంజారా నృత్య ప్రదర్శనను జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో జరిపిన కృషి అభినందనీయమని అందుకుమాచార్య డివాసగా తాను గర్విస్తున్నానని తెలియజేయడం జరిగింది ఇంతేకాక రాబోయే రోజుల్లో విద్యాశాఖ చేప చేపట్టే ఏ కార్యక్రమానికైనా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని విద్యార్థులలో నూతన వరవడిని పెంచే విధంగా విద్యాశాఖ కార్యక్రమాలు చేపట్టాలని సూచించడం జరిగింది



## వృద్ధులు,దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయ

**మహబూబ్ నగర్ జనవరి7( సమయం న్యూస్). :** వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రతి సోమవారం జరిగే సాధారణ ప్రజావాణి కి రాలేక ఇబ్బందులు పడుతున్న వృద్ధులు,దివ్యాంగుల సౌకర్యార్థం ప్రతినెల మొదటి బుధవారం స్థానిక అర్బన్ తహిసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె వృద్ధులు, దివ్యాంగుల నుండి వారు ఎదుర్కొంటున్న సమస్యల పై దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఇందులో తనకు గృహజ్యోతి పథకం వర్తింపజేయాలని ఒక దివ్యాంగుడు కోరగా, తనకు ఇల్లు లేదని ఇందిరమ్మ ఇళ్ల కేటాయించాలని ఒక వృద్ధుడు కోరాడు. వికలాం గులకు కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని వికలాంగుల సంఘం విజ్ఞప్తి చేసింది. అంత కు ముందు జిల్లా సంక్షమ శాఖ అధికారిణి జరీనా బేగం గతంలో వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో నర్సింహులు, ఆర్డీవో నవీన్, ఆర్టీసీ అధికారి వహీద్, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, పాల్గొన్నారు



## చైనా మాంజా విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

● కోస్గి ఎస్సై బాలరాజు.

● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తనిఖీలు

**కోస్గి మున్సిపల్, జనవరి,07(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలో చైనా మాంజా విక్రయాలను అరికట్టేందుకు కోస్గి ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో కోస్గి పోలీసులు నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్. వినిత్ ఐపీఎస్ అదేశాలమేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ పతంగులు (గాలిపటాలు) అమ్మే షాపులలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, చైనా మాంజా నిల్వలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. చైనా మాంజా వల్ల మనుషులకు, ముఖ్యంగా చిన్నారులకు,వాహనదారులకు, పక్షులకు తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముందని ఎస్సై బాలరాజు తెలిపారు. చైనా మాంజా విక్రయాలు, నిల్వలు, వినియోగం పూర్తిగా నిషేధించబడినవని స్పష్టం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వివిధ షేపుల యాజమానులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ హెచ్చరించారు. వ్యాపారులు ఎలాంటి నిషేధిత వస్తువులను విక్రయించకుండా సహకరించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని, ఎక్కడైనా చైనా మాంజ విక్రయిస్తే అట్టి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా 217 లూయి బ్రెయిలీ జయంతి వేడుక

**నిజామాబాద్ జనవరి7( సమయం న్యూస్).:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కు సమీపంలో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అందుల వనరుల కేంద్రం ఆవరణలో అంధుల జీవనజ్యోతి, అక్షర ప్రదాత, బ్రెయిలీ లిపి నిర్మాత డాక్టర్ లూయి బ్రెయిలీ217వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షమ అధికారిని రసూల్ బి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ మరియు నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పాల్గొన్నారు.. వారు మాట్లాడుతూ లూయి బ్రెయిలీ ఒక లిపి కాదని అందుల ఆశాజ్యోతి గా మహొన్నత మార్గానికి శ్రీకారం చుట్టారని వారు పేర్కొన్నారు.. అందుల అభ్యున్నతికి అందత్వమనేది ఒక అడ్డు కాదని వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారిలో ఆత్మవిశ్వాసం కల్పించే దిశగా తన తండ్రి ప్రోత్సాహం ద్వారా లిపిని తయారు చేయడం జరిగిందని తెలిపారు.. సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పెద్దలు చెప్పడం జరిగిందని కళ్ళులేకున్నప్పటికీ ప్రపంచాన్ని ఏ విధంగా చూడడం అనేది ఆయన ఆలోచన ద్వారా బ్రెయిలీ లిపి లిఖించేందుకు ముందుకు రావడం జరిగిందని చెప్పారు. ఎప్పుడైతే ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ ఎవరు కూడా నిరాశ నిశ్రుహలకు గురి కాకుండా ఉండేందుకు ఆత్మవిశ్వాసం ధైర్యం ఆశ అనేది కలిగి ఉన్నప్పుడే వారు ఉన్నత స్థాయికి కచ్చితంగా ఎదగడం జరుగుతుందని తెలిపారు.. అలాగే స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి , కార్యదర్శి సిద్దయ్య మరియు స్నేహ సొసైటీ ఉపాధ్యాయ సిబ్బంది మరియు జిల్లా మహిళా శిశు సంక్షమ శాఖ ప్రతి ఒక్కరి సహకారంతో స్నేహ సొసైటీ దివ్యాంగ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు.. అలాగే గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకోవడం జరిగిందని తెలిపారు.. సకలాంగులకు దీటుగా స్నేహ సొసైటీ విద్యార్థినీ విద్యార్థులు రికార్డులు సృష్టిస్తున్నారని చెప్పారు.. అలాగే ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సైతం జాతీయ సమైక్యత పాటపై సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఒక గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు.. అలాగే దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ కూడాను చాలామంది సైంటిస్టులుగా ఒక ఐఏఎస్ ఐపీఎస్ మరియు ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం రాణించడం జరిగిందన్నారు.. ఉన్నత స్థాయికి ఎదగడానికి ఏది అడ్డు కాదని స్నేహ సొసైటీ దివ్యంగా విద్యార్థులు సైతం నిరూపిస్తున్నారని వారు అభినందించారు.. ప్రతి తల్లిదండ్రులు పిల్లల్లో ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ ఉన్నతస్థాయికి ఎదిగే దిశగా ప్రోత్సాహం అందించాలని సూచించారు.. ఇదిలా ఉండగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య దృష్టికి దివ్యాంగులు ఎదుర్కొం టున్న సమస్యలను తీసుకురావడం జరిగింది.. అందుకు అనుగుణంగా వెంటనే స్పందించిన పోలీస్ కమిషనర్ వారి సమస్యలకు అలాగే దివ్యాంగులకు ప్రజలకు ఉపయోగపడే మంచి ఆలోచన అనేది తీసుకురావడం సంతోషకరమ న్నారు.. అలాగే ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడినటువ ంటి వారు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం అధిగమించే దిశగా ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.. అయితే డయల్ 100 అనేది ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా దృష్టికి వచ్చేది కానీ అవగాహన లోపము మరి ఇంకా ఏ ఇతర సమస్యలు మరోసారి పూర్తిస్థాయిలో తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ ఉద్యోగులు గాని విద్యార్థులు గాని ఎదుర్కొంటున్న సమస్యలు అనేది పసిగట్టి చెప్పడం ద్వారా వారి సమస్యలను తీర్చేందుకు పోలీస్ శాఖ సైతం కృషి చేస్తుందని తెలిపారు.. ఏదైతే అంద విద్యార్థుల ఉన్నతి కోసం లూయి రచించిన లిపి ఆయన ఆశయాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కష్టపడాలని సూచించారు.. అనంతరం నోటుబుక్కులను పెన్నులను పంపిణీ చేశారు. స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య అందుల వనరుల కేంద్రంలో ఉన్న వసతులు మరియు దివ్యాంగ విద్యార్థుల ఉన్నతి కోసం కావలసిన సౌకర్యాలను జిల్లా సంక్షమ అధికారిని దృష్టికి తీసుకురావడం జరిగింది.. అలాగే జిల్లా సంక్షమ అధికారి రసూల్ బి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో రాణించడం దివ్యాంగుల ఉన్నతికి నిదర్శనం అన్నారు అలాగే కంప్యూటర్ శిక్షణను ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు... ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, అర్బన్ సిడిపిఓ సౌందర్య, అంద ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సాయన్న ,ఎజజూా అధ్యక్షుడు సాగర్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఆరోగ్య రాజు మరియు 100 నిరుద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇలియాజుద్దీన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సిపి సాయి చైతన్య స్నేహ సొసైటీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు అంద విద్యార్థిని రజిని స్నేహ సొసైటీ పాఠశాలకు 50 వేల విలువైన క్లాస్ రూమ్ బెంచీలను విరాళంగా అందించారు

# సీతారామ డీస్ట్రిబ్యూటరీ భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

**● అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం, జనవరి 7: ( సమయం న్యూస్ ) :** సీతారామ డీస్ట్రిబ్యూటరీ_నాల్ భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం అదనపు కలెక్టర్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ_నాల్ పనులకు భూసేకరణపై, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్అజయ్ యాదవ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.సీతారామ ప్యాకేజీ 2 సంబంధించి 12ఎల్-ఆర్ఎం1 మైనర్ కాల్వ ద్వారా కల్లూరు, పెనుబల్లి మండలాల్లో 12 వేల 454 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందుతుందని, దీనికి సంబంధించి అవసరమైన భూముల సేకరణ కోసం పెనుబల్లి మండలంలో ఎస్.డి.ఆర్. ప్రక్రియ ఫిబ్రవరి 3, 2026 నాటికి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేయాలని తెలిపారు.గ్రామాల వారీగా ఎంజాయ్ మెంట్ సర్వే పురోగతి వివరాలను ఆరా తీసిన అదనపు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. సీతారామ ప్రాజెక్టు డీస్ట్రిబ్యూటరీ కాల్వలకు సంబంధించి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేసి 45 రోజులు గడువు ముగిసిన తర్వాత భూముల సేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామ సభ నిర్వహించి చట్టం ప్రకారం అవార్డు జారీ, తదుపరి చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, సర్వేయర్లు, సంబంధిత మండల తహసిల్దార్ లు, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామ సర్పంచ్ తుమ్మల మహేష్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది

**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 7 :** జగదేవపూర్ మండలంలోని కొత్తపేట గ్రామ నూతన సర్పంచ్ గా గెలుపొందిన తుమ్మల మహేష్ స్వతంత్ర అభ్యర్థి గజ్వేల్ లోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ నియోజక వర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది వారితోపాటు వార్డ్ మెంబర్లు ఆంజనేయులు మైపాల్ కర్ణాకర్ మహేష్ రాజు వేణు వెంకట్ స్వామి తదితరులు వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేయడం జరిగింది అనంతరం మున్సిపాలిటీలోని కాంగ్రెస్ మాజీ వార్డ్ మెంబర్లు ధనరాజ్ రమేష్ లింగం సత్తయ్య రవి రాజు వెంకట్ ధర్మేందర్ ప్రశాంత్ లు కాంగ్రెస్ పార్టీని వీడి అంటే ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది



వారికి గులాబీ కండువా వేసి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన వంటేరు ప్రతాప్ రెడ్డి

ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేయడం జరుగుతుందన్నారు కొత్తపేట గ్రామంలో ఎన్నో రోజులుగా ఇనాం పట్టాలుగా ఉన్న భూములను_సిఆర్ ప్రభుత్వ హయాంలో పట్టా భూములుగా మార్చి పట్టా పాస్ బుక్ లను నిరుపేదలకు పంచడం జరిగిందన్నారు అంతేకాకుండా గ్రామాలలో అన్ని విధాలుగా అన్ని హంగులుగా శుద్ధి చేసిన గ్రంథం_సిఆర్ ది అన్నారు తూప్రాన్ పట్టణంలో రోడ్డు వెడల్పుతో పాటు మధ్యలో డివైడర్ బటర్ఫ్లై లైట్లు అధునాతన మున్సిపల్ భవనంతో పాటు తూప్రాన్ పట్టణ రూపురేఖలను మార్చిన ఘనత_సిఆర్ ది అన్నారు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు విప్పితే అబద్ధం మాట్లాడుతున్నారని దేవుళ్ళపై ప్రమాణం చేస్తున్నారని తెలిపారు రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మూడు లక్షల కోట్ల అప్పుచేసి ఏ అభివృద్ధి కార్యక్రమానికి ఏ సంక్షమ కార్యక్రమానికి నిధులు వినియోగించారు ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు రైతులకు ఈయూరియా దొరకక , సక్రమంగా కరెంటు రానీరైతులసతమతమవుతున్నారని తెలిపారు రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు బట్టు సుధాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఇటిక్యాల గ్రామ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్తా, పీర్లపల్లి మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి జగదేవపూర్ మాజీ ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్ కనకయ్య తదితరులున్నారు

# రోడ్డు విస్తరణలో తొలగించిన మహబూబ్ సుభాని దర్గాను యధ స్థానంలో ఏర్పాటు చేయాలి..

**● వికారాబాద్ జిల్లా ఎంఐఎం పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి, కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.బీ. గుల్షన్**



**కొడంగల్ మున్సిపల్, జనవరి,07(సమయం న్యూస్) :** ఎంఐఎం అధ్యక్షుడు గుల్షన్ మాట్లా డుతూ..కొడంగల్ పట్టణ కేంద్రంలో రోడ్డు విస్తరణలో తొలగించిన మహిబూబ్ సుభాని దర్గా ను యధ స్థానంలో ఏర్పాటు చేయాలి. దర్గా తొలగించి నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు పనులు చేపట్టక పోవడం సరైంది కాదు. దర్గా విషయంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సమయంలో దర్గా ను యథ స్థానంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినా.. సీఎం ఆదేశాలను అధికారులు పట్టించుకోక పోవడం సమంజసం కాదన్నారు. సీఎం హామీ మేరకు.. ధర్నాలు, ఆందోళనలను విరామించుకున్నాం. అయినా... ఇప్పటి వరకు దర్గా ఏర్పాటు గురించి అధికారులు స్పందించకపోవడంలో అంతర్యం ఏంటో తెలియడం లేదన్నారు. ఇప్పటికైనా దర్గా ఏర్పాటు కు అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో ధర్నా, ఆందోళనలకు వెనుకాడేది లేదన్నారు.

# పరిమితికి మించి తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

**● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్**

**నారాయణపేట, జనవరి,07(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలపై ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రోజురోజుకు పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం వలన రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, ప్రజల ప్రాణాలు, భద్రత దృష్ట్యా ఈ స్పెషల్ డ్రైవ్ను చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ డ్రైవ్లో భాగంగా ఆటోలు, ట్రాక్టర్లు, టెంపోలు, లారీలు, ప్రైవేట్ బస్సులు, స్కూల్ వాహనాలు తదితర అన్ని రకాల ప్రజా మరియు ప్రైవేట్ వాహనాలను క్షణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలను తక్షణమే సీజ్ చేయడంతో పాటు, చట్ట ప్రకారం జరిమానాలు విధించి, సంబంధిత వాహనా యజమానులు పై ఖీ×= నమోదు చేస్తామని అలాగే మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ (వీఎ×) అధికారులకు అప్పగించడం జరుగుతుందని స్పష్టం



చేశారు. ఇకనుండి ఈ విధమైన తనిఖీలు నిరంతర కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు.పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం వలన వాహనాలపై నియంత్రణ కోల్పోయి ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో పాటు, అమాయక ప్రజల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుందని ఎస్పీ హెచ్చరించారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రయాణించే వాహనాల విషయంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

**వాహనదారులకు జిల్లా ఎస్పీ సూచనలు:**

వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి అనుమతించిన ప్రయాణికుల పరిమితిని కచ్చితంగా పాటించాలని డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫైట్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫైట్ వంటి పత్రాలను చెల్లుబాటు అయ్యే విధంగా ఉంచుకోవాలనిలి రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని

ప్రజా రవాణా వాహనాల్లో ప్రయాణించే వారు కూడా భద్రతా విషయాలపై అప్రమత్తంగా ఉండాలనిసూచించారు.వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదు, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదు, తప్పకుండా హెల్మెట్ సీట్ బెల్ట్ ఉపయోగించాలని సూచించారు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

# రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకునిరావాలి.

**● మార్కెట్ కమిటి చైర్మెన్ సదాశివ రెడ్డి**



**నారాయణపేట, జనవరి,07(సమయం న్యూస్) :** నారాయణపేట స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించిన 2రోజుల ాామీాం=× పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంబించారు . ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హజరైన మార్కెట్ కమిటి చైర్మెన్ సదాశివరెడ్డిన మాట్లాడుతూ జిల్లాలో 19 పాఠశాలలు ాామీాం=× పథకానికి ఎంపికైనాయి. ఈ పథకం ద్వారా పాఠశాలలకు ప్రత్యేక నిధులు విడుదలైతాయని, దానిలో భాగంగానే పోటీలు నిర్వహించడం అభినందనీయమని, జిల్లాలో నుంచి ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకుని రావలని కోరారు.ఈ కార్యక్రమంలో ా+ఖీ జిల్లా సెక్రటర్ శ్రీనివాస్ రెడ్డి గారు 19 పాఠశాలలకు చెందిన మంది 600 మంది పాల్గొన్నారనీ ఈ పోటీలలో పాల్గోన్నారని, ఇక్కడ పంపించడం జరుగుతుందని తెలిపారు. 600 గెలుపొందిన టీం లను రాష్ట్ర స్థాయి రెండు రోజుల ఈ కార్యక్రమంలో మొదటి రోజు ఖో-ఖో మరియు వాలీబాల్ క్షలు నిర్వహించామని తేలిపారు. రెండో రోజు కబడ్డీ మరియు అథ్లెటికీ, ఫుట్ బాల్ ను నిర్వహిస్తామని తెలిపాయి.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అదికారులు విద్య సాగర నాగర్జున రెడ్డి శ్రీనివాసులు మరియు వ్యాయాము విద్య ఉపాద్యాయులు నర్సాములు, సాయినాథ్. రత్నయ్య, రమణ, బాల్ రాజు, వెంకటేష్, స్మార్గారెడ్డి, వెంకటేష్, రామిర్రల్లారెడ్డి, శ్రీధర్ గౌడ్ మౌలాలి, వేణుగోపాల్, ఆక్సర్ పాష, చంద్రశేఖర్, ఆనంతసేన, పారిజాత, సౌ, బసంతరిక్ష అంజవేయలు, చక్రవర్తి మొదలైన వారు పాల్గన్నారు.

# ఉర్స్ ఉత్సవాలకు ముస్తాబవుతున్న బిజిగిర్ షరీఫ్ లోని హజ్రత్ సయ్యదా ఆమీన బిబి దర్గా...



తేది:12-01-2026 (22రజ్జబ్ 1447హిజ్రి) సోమ వారం నాడు రాత్రి 10:00 గంటలకు

హజ్రత్ సయ్యదా అమీన బిబి దర్గా సంథల్ ఉఉర్సు ఉత్సావాలు బీజీగిర్ షరీఫ్ దర్గా వద్ద తేదీ 12-1-2026 నిర్వహించబడును ...22రజ్జబ్ 1447 హిజ్రీ సోమ వారం రాత్రి 10 గంటలకు ఉర్సు ఉత్సవాలు నిర్వహించ బడును. కమిటీ చైర్మెన్ సయ్యద్ ఇక్బాల్ కమిటీ సభ్యులు తెలిపారు.



## ఉద్యోగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం.

● డి. నాగరాజమ్మ, జిల్లా రెవెన్యూ అధికారి సిద్దిపేట జిల్లా



**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 7 :** సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం లోతెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరశీ 2026 క్యాలెండర్ ను నాగరాజమ్మ జిల్లా రెవెన్యూ అధికారి (ఐ=వా) చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో పనిచేసే పద్మశాలి ఉద్యోగులు అన్ని రంగాలలో ముందుకు వరుసలో ఉండాలన్నారు. ఇంతమంది ఉద్యోగుల కలిసికట్టుగా ఒక కుటుంబ సభ్యులుగా ఉండడం అభినందనీయమన్నారు. ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉండి ఉన్నత పదవుల్లో ఎదగాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మామిడ్యాల రామ్మోహన్ ,ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ ,గౌరవ అధ్యక్షులు సిహెచ్. నర్సింలు ,ముఖ్య సలహాదారు రాం భాస్కర్ ,కోశాధికారి రచ్చ రమేష్ ఉపాధ్యక్షులు లాగిశెట్టి రాజు ,కాముని సాయికుమార్ ,అరుణ్ కుమార్, పాము సందీప్ ,సురేష్ జమున రాణి, ప్రియాంక, శ్యామల, అరుణ ,దీపిక ,పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

● కోస్గి సీఐ సైదులు




**మద్దూర్ మున్సిపల్, జనవరి,07(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కోస్గి సర్కిల్ ఇన్స్పెక్టర్ (ఏఐ) సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ లు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. అధిక వేగంతో వాహనాలు నడపరాదు, మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్ వినియోగం వంటి నిర్లక్ష్య చర్యల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్లే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించి రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు తోడ్పడాలని అధికారులు కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని మంత్రికి సత్తుపల్లి ఎమ్మెల్యే వినతి



**ఖమ్మం , జనవరి 7 : ( సమయం న్యూస్ ) :** తన నియోజకవర్గం పరిధిలో గల కల్లూరు ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నహాస్పిటల్స్ సందర్భంగా డయాలసిస్ సెంటర్ ను కూడా ప్రారంభించాలని కోరుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదరరాజానర్సింహా ను మంగళ వారంసెక్రటరియేట్ లోని మంత్రి ఛాంబర్ లోకలిసి ,సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు వినతి పత్రాన్ని సమర్పించారు. కల్లూరులోఏర్పాటు చేస్తున్నటువంటి హాస్పటల్స్ ప్రారంభోత్సవం గురించి , చర్చించి , డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలనితద్వారాసత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రిత్వరలోనే నిర్ణయం తీసుకుంటానని చెప్పడం జరిగిందనీ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్మట్టా రాగమయి చెప్పారు.

## ఉర్దూ యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద విద్యార్థుల ఆందోళన




రేవంత్ ప్రభుత్వం యూనివర్సిటీ భూములను లాక్కోవడాన్ని నిరసిస్తూ ఆందోళన

ఉర్దూ యూనివర్సిటీ పై ప్రభుత్వం వైఖరికి నిరసనగా నినాదాలుయూనివర్సిటీ ప్రభుత్వ జాగీరు కాదని.. యూనివర్సిటీ భూమిపై కన్నేస్తే ఖబర్దార్ అంటూ నినాదాలు చేస్తున్న విద్యార్థులుసెంట్రల్ లైబ్రరీ నుంచి ర్యాలీగా ప్రధాన గేటు వరకు బయలుదేరిన విద్యార్థులు

# NH-65పై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

● డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో వాహనదారులకు విస్తృత ప్రచారం




**సంగారెడ్డి, జనవరి 7( సమయం న్యూస్).:** జాతీయ రహదారి మాసోత్సవంలో భాగంగాడెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిఉ65 పై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారుల కోసంరోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారుఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన ఆవశ్యకత గురించి వాహనదారులకు వివరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాహనదారులకు అభినందనగా ఫ్లయర్లు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు మరియు ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో–రిఫ్లెక్టివ్ టేప్‌ను అమర్చారు. ఇది ప్రమాదాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి మహేష్ కుమార్ పాల్గొని, రోడ్డు భద్రతపై విలువైన సూచనలు అందించారు. డీటీపీఎల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షతంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలిచింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని డీటీపీఎల్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో డీటీపీఎల్‌మేనేజర్లు విజయేందర్ రెడ్డి, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవిగి భద్రేశ్వర స్వామి దేవస్థాన దుకాణాల సముదాయములను ప్రారంభం..

● తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూర్, మున్సిపల్, జనవరి,07(సమయం న్యూస్)**

తాండూర్ పట్టణంలో శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవస్థాన దుకాణాల సముదాయములను ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (దీవీ=).. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...భావిగి భద్రేశ్వర స్వామి దేవాలయం పేరు, ప్రతిష్టలు ఉన్న దేవాలయం. ఆ రోజు ఓ పెద్దమ్మ చెప్పింది "దాసోహం" నిర్మించాలని. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న, ఒడిదుడుకులు ఉన్న అందరి సహకారంతో ముందుళ్ళి దాసోహం నిర్మించాం. షాపింగ్ కాంప్లెక్స్ (17 షాప్స్) నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి వచ్చిన. మొత్తం 64 షాపులు నిర్మాణం లో ఉన్నాయి. ఈ రోజు 17 షాపులు ప్రారంభించుకోవడం సంతోషం, అతి త్వరలో మిగిలిన వాటిని కూడా పూర్తి చేస్తాం. వేద పాఠశాల ఏర్పాటు చేయాలని సమాజం వారు అడుగుతునారు. అది కూడా ఏర్పాటు చేస్తాను. కొంత మంది కాంప్లెక్స్ ప్రారంభోత్సవం కావొద్దు అని హైకోర్టుకు వెళ్ళారు. స్వామి వారి ఆశీర్వాదం సంపూర్ణంగా మనకుంది. అభివృద్ధికి అందరూ సహకరించాలి. నాడు 7వ గ్యారంటీగా వ్యాపారస్తులకు ఎవ్వరికి ఇబ్బంది కానివ్వను అని చెప్పిన. నేడు పక్క అమలు చేసి చూపిస్తున్న. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ ను కమిటీ సభ్యులకు, వీరశైవ సమాజం వారికి ప్రత్యేక అభినందనలు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మోమిన్‌పేట్‌లో రోడ్డు భద్రత పైన అవగాహన కార్యక్రమం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,



**మొమిన్ పేట మండలం, జనవరి,07(సమయం న్యూస్)**

రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు రోడ్డు భద్రతపై కీలక సందేశాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్యం, అజాగ్రత్త, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలేనని తెలిపారు. రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమ ప్రాణ భద్రతతో పాటు తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. ప్రత్యేకంగా రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, వన్–వే నియమాలు, ఓవర్‌టేకింగ్ నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. "రోడ్డు పై ప్రయాణించే సమయంలో మీ భద్రత మీ చేతుల్లోనే ఉంటుంది. ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యం" అని ఎస్పీ తెలిపినారు. విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకొని, తమ కుటుంబ సభ్యులకు, మిత్రులకు కూడా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీసుల చర్యలతో పాటు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ వాహనదారులతో కలిసి రోడ్డు భద్రతపై సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా ట్రాఫిక్ నియమాల పాటింపు, రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మోమిన్‌పేట్ సీఐ వెంకట్, మోమిన్‌పేట్ ఎస్సై అరవింద్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, వాహనదారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటాం.

● దేవనూరు గ్రామపంచాయతీనీ క్షత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీడీఓ నాగసాయి శ్రీనిజ

**యాలాల మండలం, జనవరి,07(సమయం న్యూస్):** గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్యలు, పారిశుధ్యం, రేషన్ కార్డులు వంటి సమస్యలను నేరుగా క్షత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం కోసం దేవనూరు గ్రామపంచాయతీని బుధవారం ఎంపీడీవో నాగసాయి శ్రీనిజ క్షత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... క్షత్రస్థాయిలో పర్యటించి, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు అవుతున్నాయా లేదా అని పరిశీలించడం జరిగిందన్నారు, ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు, అభివృద్ధి పనులను పర్యవేక్షంచడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందన్నారు. కొత్తగా చేపట్టిన రోడ్లు, భవనాలు, ఇతర మౌలిక సదుపాయాల పనులను పర్యవేక్షంచడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలను నేరుగా విని, అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపడం కోసం ఈ క్షత్ర పర్యటన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.



## పర్యావరణం పరిరక్షణ లో మొక్కలు నాటిన ఎన్. ఎస్.ఎస్ వాలంటీర్లు

**బొంరస్ పేట మండలం, జనవరి,07(సమయం న్యూస్) :** కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల ఎన్. ఎస్. యూనిట్ –1 మరియు యూనిట్–2 ల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం శీతాకాల ప్రత్యేక శిబిరం ఆరవ కార్యక్రమం లో భాగంగా రేగడి మైల్వార్ గ్రామంలో యోగ,శారీరక వ్యాయామం,పరిశుభ్రత స్వచ్ఛ భారత్ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఎన్. ఎస్.ఎస్ వాలంటీర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది తో రహదారికి ఇరువైపుల ఉత్సాహంగా మొక్కలను నాటరూ. ఇందులో గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ, ఉప సర్పంచ్ చంద్రప్ప, వెంకట్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ నాగరాజు,పల్లె దవాఖాన డా. నవ్యశ్రీ,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు,ఎన్. ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక పల్లె దవాఖాన డా. నవ్యశ్రీ , బి ఎం ఎస్ సమక్షంలో గ్రామంలోని గర్భిణీ శస్త్రీలకు మందుల పంపిణీ, చిన్న పిల్లలకు పోలియో, ఇతర వ్యాక్సిన్ లను ఇవ్వడంతో పాటు వివిధ రకాల వ్యాధులను గురించి తెలియజేసినారు. అదే విధంగా ప్రభుత్వ పథకాల పై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించినారు. మధ్యాహ్నం వాలంటీర్లచే నృత్య ప్రదర్శన, కథ రచన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్. ఎస్.ఎస్ యూనిట్ శ్రీ,శ్రీశ్రీ ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డా. ఆర్. శ్రీనివాస్,డా. ఈ. సొమ్ము, రమేష్, రమేష్,గ్రామ పంచాయతీ పాల్గొన్నారు

## తుది అభివృద్ధి పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సమీక్షంచారు.

**జనగాం మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన లేబర్ ఆఫీస్ భవన నిర్మాణ, బతుకమ్మ కుంట తుది అభివృద్ధి పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌సమీక్షంచారు.**



**జనగాం జనవరి 7( సమయం న్యూస్). :** ఈ సందర్భంగా లేబర్ ఆఫీస్ భవన నిర్మాణ పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను ఆయన సమగ్రంగా సమీక్షంచారు. మిగిలిన పనులను నిర్దేశిత గడువులో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అలాగే జనగాం మున్సిపాలిటీ పరిధిలోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనుల తుది దశను పరిశీలించి, పరిసరాల సుందరీకరణ, ప్రజలకు అనుకూలమైన సౌకర్యాల కల్పనపై సూచనలు చేశారు. అభివృద్ధి పనులు ప్రజల వినియోగానికి అనువుగా, దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా ఉండాలని తెలిపారు.ప్రజల కోసం చేపట్టే మౌలిక వసతుల పనులు నాణ్యతతో పాటు సమయపాలనతో పూర్తి కావాలని.... ఎలాంటి లోపాలు లేకుండా, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జనగాం మున్సిపల్ కమిషనర్, లేబర్ ఆఫీసర్, మున్సిపల్ శాఖ ఇఇ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# వందేమాతరం స్ఫూర్తితో ముందుకు సాగాలి

- విద్యార్థులు స్వావలంబనకు ప్రాధాన్యం ఇవ్వాలి
- వరంగల్ లోక్‌సభ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పిలుపు
- వందేమాతరం పై ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎంపీ




**హన్మకొండ జనవరి7( సమయం న్యూస్). :**హన్మకొండ ( జనవరి 7) : స్వాతంత్ర్యఉద్యమ శంఖారావం వందేమాతరం గేయానికి 150 ఏళ్ల నిండిన సందర్భాన్ని గుర్తుచేసే అరుదైన చిత్రాలతో పాటు భారత రాజ్యాంగ రచన ఘట్టాలను తెలియజేసేలా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను వరంగల్ లోక్‌సభ సభ్యులు డాక్టర్ కడియం కావ్య బుధవారం ప్రారంభించారు. పింగళి మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన మూడురోజుల ఎగ్జిబిసన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ వందేమాతరం అనేది కేవలం ఒక గీతం కాదని, అది భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రాణం పోసిన త్యాగస్ఫూర్తి, దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీక అని ఆమె పేర్కొన్నారు. వందేమాతరం నినాదం భారతీయుల ఆత్మగౌరవానికి, స్వాతంత్ర్య ఉద్యమంలో వారి తపన-త్యాగాలకు ప్రతిరూపమని పేర్కొన్నారు. సుమారు 150 సంవత్సరాల క్రితం మహాకవి బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం భారతమాత ఔన్నత్యం, ఆధ్యాత్మిక వైభవం, సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. బ్రిటిష్ పాలకుల “విభజించి పాలించు” విధానానికి వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకం చేసిన శక్తి వందేమాతరమేనని, కులం, మతం, ప్రాంత భేదాలు మరిచి “దేశమే ప్రథమం” అన్న భావనను పెంపొందించిందని ఆమె అన్నారు. 1938లో నాటి హైదరాబాద్ సంస్థానంలో ప్రారంభమైన వందేమాతర ఉద్యమాన్ని నిజాం ప్రభుత్వం నిషేధించిన విషయాన్ని గుర్తు చేసిన ఆమె ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో సహా పలువురు ఆ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఈ సందర్భంగా తాను పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడు వందేమాతరం గేయాన్ని ఆలపించి బహుమతి సాధించిన విషయాన్ని ఆమె గుర్త చేసుకున్నారు.నేటి తరం వందేమాతరం 150వ ఉత్సవాలను స్ఫూర్తిగా తీసుకుని అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని కోరారు.విద్యార్థినులు, యువతులు విద్య, కెరీర్‌పై దృష్టి సారించి విజయం సాధించాలని ఎంపీ కావ్య పేర్కొన్నారు. సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆత్మవిశ్వాసంతో సమస్యలను అధిగమించి జీవితంలో సొంత కాళ్లపై నిలబడేలా ఎదగాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల విజేతకు ఎంపీ డాక్టర్ కావ్య బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అంతకుముందు ఈ ఎగ్జిబిషన్‌ను స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు. సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ కోటేశ్వర్‌రావు తన ప్రారంభ ప్రసంగంలో వందే మాతరం గేయం, స్వాతంత్ర్య పోరాటంలో పోషించిన కీలక పాత్రను ప్రస్తావించారు. జాతీయగేయంగా తరతరాలుగా ప్రజలను ప్రేరేపిస్తూ దేశవ్యాప్తంగా లోతైన దేశభక్తి భావాన్ని పెంపొందించిందని పేర్కొన్నారు. వందే మాతరం ప్రయాణానికి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ ప్రయత్నం జాతీయ వాదాన్ని పునరుద్దీపింపజేయడం, పౌరులు భారతదేశంతో భావోద్వేగపరంగా, సాంస్కృతికంగా మళ్లీ అనుసంధానమయ్యేలా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నదని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి ఏడాది వందేమాతరం పై ఒక కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. వందేమాతరం 150 ఏళ్ల సందర్భాన్ని గుర్తుచేసే అరుదైన చిత్రాలతో పాటు రాజ్యాంగ నిర్మాణ విశేషాలతో కడిన ఈ ప్రత్యేక ప్రదర్శన జనవరి 7 నుంచి 9 వరకు అందుబాటులో ఉంటుంది. సెల్ఫీ పాయింట్ లను ఏర్పాటు చేసినట్లు సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి బి.తరుణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## దివంగత రిటైర్డ్ ఎంఈఓ వెంకట్ రావు శంభు జ్ఞాపకార్థం.

- అంగన్వాడీ భవనానికి స్థలం విరాళం చేసిన కుటుంబ సభ్యులు





**కొడంగల్ మండలం, జనవరి,07(సమయం న్యూస్) :** కొడంగల్ మండలం పెద్ద నందిగామ గ్రామంలోని అంగన్వాడీ పాఠశాలకు సొంత భవనం లేక చిన్నారులు ఇబ్బం దులు పడుతున్న నేపథ్యంలో దివంగత రిటైర్డ్ మండల విద్యాధికారి వెంకట్ రావు శంభు కుటుంబం గొప్ప మనసు చాటుకుంది. అంగన్వాడీ పాఠశాల భవన నిర్మాణం కోసం తమ సొంత భూమిని విరాళంగా ఇవ్వాలని కుమారులు నిర్ణయించారు.స్థానిక సర్పంచ్ చెన్బస్ కుమార్, మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి విజ్ఞప్తికి స్పందించిన శంభు వెంకట్ రావు కుమారులు అరవింద్ రావు శంభు, రాఘవేందర్ రావు శంభు, లక్ష్మణ్ రావు తమ తండ్రి, వెంకట్ రావు శంభు, దివంగత తల్లి అనుసూయ బాయి శంభు వారి జ్ఞాపకార్థం అంగన్వాడీ పాఠశాల భవనం నిర్మించేందుకు స్థలాన్ని విరాళంగా అందజేశారు.దివంగత వెంకట్ రావు శంభు ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా, మండల విద్యాధికారిగా కొడంగల్ నియోజకవర్గంలో సేవలందించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని గ్రామ పెద్దలు గుర్తు చేశారు.బుధవారం అంగన్వాడీ పాఠశాల భవన నిర్మాణానికి సర్పంచ్ చెన్బస్ కుమార్ ఆధ్వర్యంలో శంభు రాఘవేంద్రరావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి శంభు వెంకట్ రావు కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో వారి పేరు మీద పాఠశాల భవనం నిర్మించుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డేవిడ్, రవికుమార్, మార్కెట్ యార్డ్ కమీషన్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఆరిఫ్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం చంద్రప్ప, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు. భీమప్పతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆకాశమే హద్దు.. అవకాశం వదలొద్దు

- పేటలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన డీఎస్పీ.



**నారాయణ పేట జనవరి7(సమయం న్యూస్). :** విద్యార్థులు చదువు, క్రీడలను సమాన ప్రాధాన్యత ఇచ్చి ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలని నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య సూచించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీఎం కప్ 2025- 26 క్రీడా పోటీల సందర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో బుధవారం ఉదయం సీఎం కప్ టార్చ్ ర్యాలీని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివ రెడ్డి తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, చదువు కు కూడా చాలా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి వారిని అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా చేయడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కాగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ మినీ స్టేడియం నుంచి సత్య నారాయణ చౌరస్తా,పాత బస్టాండ్ సెంటర్ చౌక్ మీదుగా దామరగిద్ద కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్ శెట్టి, మార్కెట్ కమిటి డైరెక్టర్ శరణప్ప, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పీడీ గొడుగు నర్సిములు, వ్యాయామ ఉపాధ్యాయులు సాయి, అనంత సేన, బాల్ రాజ్, రమణ, రత్నయ్య, అక్తర్ పాషా, మైనార్టీ గురుకుల కళాశాల, బీసీ బాలికల జూనియర్ కళాశాల, స్థానిక క్రికెట్ అకాడమీ క్రికెటర్లు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులతో చేపట్టిన అసంపూర్తి పనులను పూర్తిచేయండి.

- జిల్లా కలెక్టర్ కే హైమావతి.




**సిద్ధిపేట జనవరి7( సమయం న్యూస్) :** బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ జిల్లాలోని ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్మాణంలో ఉన్న పనుల మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల గూర్చి ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్. హైమావతి సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఆయా గ్రామంలో ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులు అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, సబ్ సెంటర్, గ్రామ మహిళా సమాఖ్య, ఫుడ్ గ్రేన్ స్టోరేజ్, ఆయా పాఠశాలలో ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాల పైన సమీక్షంచారు. ఆయా గ్రామంలో స్థల కొరత గల గ్రామాల్లో సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ లతో సమావేశం నిర్వహించి స్థల అన్వేషణ చెయ్యాలని డిపిఓ ను ఆదేశించారు. స్థలం ఉండి పనులు మొదవలవ్వని వాటిని వెంటనే పనులు మొదలు పెట్టీ యుద్ధ ప్రతిపాదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒక ప్రణాళిక ప్రకారం పనుల్లో ప్రతి వారం పురోగతి సాధించాలని నిర్మాణంలో ఉన్న పనులు ఫిబ్రవరి 15 వరకు పూర్తి చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థలం దొరకని గ్రామాల్లో పనులను రద్దు చెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జడ్పీ సీఈవో రమేష్, డిపిఓ రవీందర్, డి ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ చిరంజీవులు, ఏ ఈ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతే పై అవగాహన



**మహబూబాబాద్ జనవరి7( సమయ్దం న్యూస్) :** రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలో ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు వాహన డ్రైవర్లకు ప్రమాదకరమైన డ్రైవింగ్ మరియు అతివేగం వల్ల కలిగే నష్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు...ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సాయి చరణ్ వెంకట్ రెడ్డి అన్నారు..

## తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి,మున్సిపల్, జనవరి,07(సమయం న్యూస్) :** పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల సంక్షమం, పరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రార్థించారు.దర్శనానంతరం ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వారి కృపతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుభిక్షత కలగాలని ఆకాంక్షించారు.



జిల్లా కోర్టు భవనంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి (డిస్ట్రిక్ట్ జడ్జి) లక్ష్మి శారద ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో న్యాయవ్యవస్థకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించుకున్నారు. జిల్లా కలెక్టర్ జడ్జి కు పూల మొక్కను అందజేసి అభివృద్ధి అలాగే పాలనలో న్యాయ విభాగం సహకారంపై సంతోషం వ్యక్తం చేశారు.

## బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ( కో ఎడ్యుకేషన్ ) క్రీడా మరియు వార్షికోత్సవం



**బాన్సువాడ జనవరి7( సమయం న్యూస్).:** సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు గారు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మరియు వార్షికోత్సవం సందర్భంగా క్రీడలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసిన పోచారం గారుఅనంతరం విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలను తిలకించారుఈ కళాశాల వార్షికోత్సవంలో కళాశాల ప్రినిపాల్, సిబ్బంది, బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గుర్తులు లేకుండానే స్థానిక పోరులో సత్తా చాటం

- ముగ్గురు మంత్రులు చేసిందేమీ లేదు
- బీ ఆర్ ఎస్ హయాం శంకు స్థాపనల కు ప్రారంభోత్సవం జరుపుతున్నారు
- మాజీ మంత్రి కేటీఆర్



**ఖమ్మం , జనవరి 7: ( సమయం న్యూస్ ) :** విడువల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి గుర్తులు లేకుండా పోటీ జరిగితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ తన సత్తా చాటిందని , గుర్తుల ప్రకారం జరిగితే అధికార పార్టీకారు స్పీడు కు అందుకోలేకా పోయేదని, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా చేసిందేమీ లేదని, తమ బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాం లో జరిగిన శంకుస్థాపనలకు నేడు ప్రారంభోత్సవాలు జరుపుకుంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం ఖమ్మం పర్యటనకు వచ్చిన కేటీఆర్ పార్టీ కార్యాలయంలో గెలిచిన సర్పంచ్ , ఉప సర్పంచ్ సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ద్విచక్ర వాహన ప్రదర్శన తలబెట్టారు. రైతుల హామీలను విస్మరించారని , కౌలు రైతుల గురించి మర్చిపోయారని , రైతుబంధు నాడు నేడు ఎలా ఉందో చర్చించుకుంటున్నారని తెలిపారు. ఒక్కొక్క మంత్రిని వ్యక్తిగతంగా ఎద్దేవా చేస్తూ విమర్శలు గుప్పించారు. వాళ్ల అంశాలను ప్రస్తావిస్తూ బీ ఆర్ఎస్ హయంలో నేడు కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న వాటిపై ఆరు పనులు గుప్పించారు. ముగ్గురు మంత్రులు మోసగాళ్ళని , 30% శాతం పర్సంటేజీలు తీసుకుంటున్నారని ఆరోపణలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , మాజీ ఎమ్మెల్యే లు సండ్ర వెంకట వీరయ్య , వనామ వెంకటేశ్వరరావు , కందాల ఉపేందర్ రెడ్డి , హరి ప్రియ నాయక్ , డాక్టర్ చంద్రావతి , ఎంపీ వద్దిరాజు రవిచంద్ర , ఆర్ జె సి కృష్ణ , కూరాకుల నాగభూషణం , మాజీ ఎమ్మెల్యే భార్య మంజుల తదితరులు పాల్గొన్నారు.

## 60 దుప్పట్లు చిల్డ్రన్ హోమ్ పిల్లలకు పంపిణీ.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జనవరి-07( సమయం న్యూస్) :** 60 దుప్పట్లు చిల్డ్రన్ హోమ్ పిల్లలకు పంపిణీ చేసేందుకు సెర్ఫ్ ఉద్యోగులు అందించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను చాంబర్ లో సెర్ఫ్ ఉద్యోగుల సంక్షమ సంఘం ప్రతినిధులు కలిసి దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, నూతన సంవత్సర సందర్భంగా జిల్లాలోని చిల్డ్రన్ హోమ్ లో ఉన్న 60 మంది అనాధ పిల్లలకు గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సెల్ఫ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు దుప్పట్లో కొనుగోలు చేసి అందించడం చాలా అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సెల్ఫ్ ఐపి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం రమేష్, హరిబాబు, కృష్ణ , సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నో హెల్మెట్ ..నో ఎంట్రీ టు కలెక్టరేట్

- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి
- రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్ జనవరి7( సమయం న్యూస్). :** ఇకపై ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించకుండా జిల్లా కలెక్టర్ కార్యాలయం లోనికి ప్రవేశం లేదు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి నిర్ణయం మేరకు కలెక్టరేట్ లోకి హెల్మెట్ లేకుండా లోనికి ప్రవేశించే ద్విచక్ర వాహనదారులను గత రెండు రోజులుగా అనుమతించడం లేదు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద రవాణా శాఖ సిబ్బంది తో కలిసి పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు పాటింపు,రోడ్డు భద్రత పై అవగాహన కలిగించేందుకు రవాణా శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ లేని కారణంగా తలకు ప్రమాదం సంభవించి అనేక మంది తమ ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పక ధరించాలని, హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలకు రక్షణగా ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్ కు ద్విచక్ర వాహనంపై వచ్చే అధికారులు,ఉద్యోగులు,ప్రజలు తప్పక హెల్మెట్ ధరించి రావాలని ,అదే విధంగా నాలుగు చక్రాల వాహన దారులు సీట్ బెల్ట్ ధరించాలని కోరారు..కలెక్టర్ కార్యాలయం లో పని చేసే ఉద్యోగులు,సిబ్బంది అందరికీ ఆదర్శంగా ఉండాలని,ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారురెవెన్యూ అదనపు కలెక్టర్ తో పాటు జిల్లా రవాణా అధికారి రఘు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సువర్ణ రాజ్,మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు,ఆర్.టి.ఏ సభ్యులు సలీం,రవాణా శాఖ,కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని.



**నారాయణపేట, జనవరి,07(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రకటన, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఎన్నికల అధికారులకు విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షంచాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,ఫోటో ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల వివరాల ప్రకటన, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాల ప్రకటనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షంచాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లలో 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఆమె తెలిపారు. జిల్లా రెవెన్యూ కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ జిల్లాలోని 4 ( నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూరు) మున్సిపాలిటీల లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించి అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా, ఫోటో ఓటర్ జాబితాలను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, ఆయా మున్సిపల్ కమిషనర్లు గోల్కొండ నర్సయ్య, శ్రీ రాములు, నాగరాజు, శ్రీకాంత్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల రుణాల రీకవరి పై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మహిళా సంఘాల రుణాలు డిపాల్ట్ కాకుండా చర్యలు
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఎన్.పి.ఏ కాకుండా జాగ్రత్తలు పాటించాలి
- అలాట్ మెంట్ కు మించి రైస్ మిల్లులకు ధాన్యం తరలించ వద్దు
- సెర్ఫ్ కార్యకలాపాల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, జనవరి-07(( సమయం న్యూస్). :** మహిళా సంఘాల రుణాల రీకవరి పై ప్రత్యేక దృష్టి సారించి , ఫిబ్రవరి 15 నాటికి పెండింగ్ రుణాల రికవరి పూర్తి చేయాలనిలిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.

బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెర్ఫ్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ లక్ష్యంలో 90 శాతం పూర్తి చేశామని తెలిపారు. ధర్మారం, ఎలిగేడు ,ముత్తారం , శ్రీరాంపూర్ లో రుణాల పంపిణీ తక్కువగా ఉందని, ఆ మండలాల్లో రుణాల పంపిణీ పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లాలోని చాలా మండలాల్లో ఆర్థికంగా రుణ లక్ష్యలను పూర్తి చేసినప్పటికీ, స్వశక్తి మహిళా సంఘాల సంఖ్యలో చేరుకోలేదని, నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం స్వశక్తి మహిళా సంఘాల సంఖ్య తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల్లో అవసరమైన చోట నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి రుణ లక్ష్యలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాల రుణాల రికవరి ఎక్కడా డిఫాల్ట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళా సంఘాల సోమ్ము ఎక్కడా దుర్వినియోగం చేయవద్దని అన్నారు. జనవరి చివరి నాటికి ఎన్.పి.ఏ మన జిల్లాలో అతి తక్కువ ఉండాలని, 100% రికవరీ వైపు దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఋణాల చెల్లింపులో నిర్లక్ష్యం, అలసత్వం వహించే మహిళా సంఘాల పట్ల రెవెన్యూ రికవరి యాక్ట్ అమలు చేయాలని, అవసరమైతే వారికి సంబంధించిన ఆస్తులు, భూముల వేలం ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి 1100 పైగా లబ్ధిదారులకు మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించినా చాలా మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణం ప్రారంభించడం లేదని కలెక్టర్ తెలిపారు. మండలాల్లో అధికారులు రుణం పంపిణీ చేసిన లబ్ధిదారులను ఫాలో అప్ చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని లేని పక్షంలో సంబంధిత లక్ష రూపాయల రుణ రికవరీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లను రద్దు చేస్తామని, అప్పుడు ఆ రుణాలు ఎన్.పి.ఏ అయ్యే అవకాశం ఉంటుందని, అలా జరగకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ సూచించారు.

మహిళా సంఘాల గ్రేడింగ్ సరిగ్గా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి గన్ని బ్యాగుల రికన్సెలేషన్ పూర్తి చేయాలని, మహిళా సంఘాలకు 100% కమీషన్ పూర్తి స్థాయిలో అందేలా చూడాలని అన్నారు. ధాన్యం కేంద్రాల నిర్వాహకులు కొంతమంది అలాట్ మెంట్ కు మించి రైస్ మిల్లులకు ధాన్యం తరలించినట్లు గుర్తించామని, రాబోయే సీజన్ నుంచి ఇటువంటి సంఘటనలు పునరావృతం కావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్థిక లావాదేవీల సంబంధించి అన్ని వివరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు రికార్డ్ అప్డేట్ చేయాలని అన్నారు. విఓఏ భవనాల నిర్మాణానికి గ్రామ పంచాయతీ తీర్మానంతో ప్రతిపాదనలు జనవరి 26 నాటికి పంపాలని అన్నారు.

వీ-హబ్ ను వచ్చే వారం ప్రారంభించే అవకాశం ఉందని, ఆసక్తి గల మహిళలకు అవసరమైన శిక్షణ అందించేందుకు రిజిస్టర్ చేయాలని, వీరు రెగ్యులర్ గా శిక్షణ తీసుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ పోలీసుల పనితీరు అభినందనీయం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ జనవరి 7( సమయం న్యూస్). :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ పోలీసుల పనతీరు అభినందనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం సిటి ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాన్ని తనిఖీ చేసారు. ఈ ఉదయం పోలీస్ పరేడ్ మైదానంకు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్కు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ అధికారులు పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాయుధ పోలీసులు నిర్వహించిన పోలీస్ పరేడ్‌ను పోలీస్ కమిషనర్ తిలకించారు. అనంతరం పోలీస్ కమిషనర్ సిబ్బందికి అయుధాలపై వున్న పరిజ్ఞానం, వాటిని వినియోగించే పద్దతులు, సిబ్బంది నిర్వహించే అయుధ పరేడ్, వ్యాయామం,యోగా మొదలైనవి పరిశీలించిన ఈ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బంది క్షత్ర స్థాయిలోనే రివార్డులను ప్రకటించారు. వీటితో పాటు పోలీసు కమిషనర్ డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజబుల్, మోటార్, అయుధగారం విభాగాల పనితీరును క్షత్ర స్థాయి-ంలో పరిశీలించి సిబ్బంది పనితీరును సిపి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**ఆకట్టుకున్న రుద్రమ వుమెన్స్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ విన్యాసాలు**

వరంగల్ పోలీస్ విభాగం ఏర్పాటయిన అనంతరం వరంగల్ కమిషనరేట్ విభాగంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలతో మొట్టమొదటి సారిగా రుద్రమ ఉమెన్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ విభాగం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విభాగంలో పనిచేసే మహిళలు పురుషులతో సమానంగా ప్రత్యేకంగా కంమాండో తరహాలో శిక్షణ పూర్తి చేయడంతో పాటు, అన్ని దేహాదారుఢ్య శిక్షణ, అయుధ శిక్షణలో ఈ రుద్రమ ఉమెన్స్ పోలీస్ స్పెషల్ ఫోర్స్ విభాగం మహిళా పోలీసుల పనితీరును పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఉమెన్ స్పెషల్ ఫోర్స్ సిబ్బంది తమ కళ్ళకు గంతలు కట్టుకోని వారికి ఇచ్చిన అయుధాలను విడదీయడంతో పాటు, తిరిగి వాటిని జోడిరచడం లాంటి విన్యాసాలను తిలకించిన పోలీస్ కమిషనర్ రుద్రమ ఉమెన స్పెషల్ పోలీస్ ఫోర్స్ సిబ్బందిని అభినందించడంతో పాటు వారికి రివార్డులను ప్రకటించారు. ఈ తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధి కారులు, సిబ్బంది అప్పగించిన విధులు సమర్థవంతంగా పూర్తి చేయాలని, శాఖపరంగా సిబ్బంది ఏదైన సమస్యవుంటే తన దృష్టికి తీసుకరావాలని తెలియజేసారు. ఈ తనిఖీల్లో అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, శ్రీనివాస్, రవి, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా, ఏసిపిలు నాగయ్య, సురేంద్ర, ఆర్.ఐ స్పర్జన్ రాజ్, సతీష్,శ్రీధర్,చంద్రశేకర్‌తో పాటు ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# ఇండియాలో మ్యాచ్‌లు ఆడాల్సిందే

## బంగ్లాదేశ్‌కు ఐసీసీ వార్నింగ్!



బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. టీ20 వరల్డ్‌కప్‌లో తమ మ్యాచ్‌లు భారత్ నుంచి శ్రీలంకకు షిఫ్ట్ చేయాలన్న అభ్యర్థనను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తిరస్కరించినట్లు తెలిసింది. ఈ మేరకు మంగళవారం బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. షెడ్యూల్ ప్రకారమే భారత్‌లో వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడాలని, లేదంటే పాయింట్లు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. అయితే ఇటీవల భారత్- బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. భద్రతాపరమైన కారణాలు చూపిస్తూ, తమ జట్టు, భారత్‌లో ఆడాల్సిన వరల్డ్‌కప్ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి లేఖ రాసింది. అయితే ఆ అభ్యర్థననే ఐసీసీ తాజాగా తిరస్కరించినట్లు తెలిసింది. వచ్చే నెలలో భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ తమ గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ భారత్‌లోనే ఆడాల్సి ఉంది. అయితే ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్‌ను బీసీసీఐ ఆదేశాల మేరకు రీసెంట్?గా కేకేఆర్ జట్టు నుంచి వదిలేయండతో ఇరు దేశాల మధ్య వివాదం ముదిరింది. ఎలాంటి వివరణ లేకుండా తమ దేశ ఆటగాడు ముస్తాఫిజుర్‌ను ఐపీఎల్ నుంచి తప్పించడంతో బంగ్లా ఈ నిర్ణయం తీసుకుంది. తమ క్రికెట్ జట్టును భారత్‌కు పంపబోమని బంగ్లా క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ఈ వివాదాల మధ్యే బంగ్లాదేశ్ ప్రపంచకప్‌నకు తమ జట్టును ప్రకటించింది. 15 మందితో కూడిన బృందం పొట్టి కప్పు టోర్నీలో పాల్గొననున్నట్లు ప్రకటన చేసింది. ఈ జట్టుకు లిట్టన్ దాస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇందులో ముస్తాఫిజుర్ రహమాన్ కూడా చోటు దక్కించుకున్నాడు. ప్రస్తుతం బంగ్లాలో దేశవాళీ టోర్నీ బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ కొనసాగుతోంది. ఈ లీగ్?లో భారత్‌కు చెందిన రిధిమా పాఠక్ ప్రెజెంటర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే భారత్- బంగ్లాదేశ్ వివాదాల నేపథ్యంలో రిధిమాను కామెంటరీ ప్యానెల్ నుంచి తొలగించారని వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై రిధిమా స్వయంగా క్లారిటీ ఇచ్చారు. తనను తొలగించారని వస్తున్న వార్తలన్నీ అవాస్తవానేనని అన్నారు. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో తానే స్వయంగా ప్యానెల్? నుంచి తప్పుకున్నట్లు క్లారిటీ ఇచ్చారు. 'బంగ్లా ప్రీమియర్ లీగ్ నుంచి నన్ను తొలగించారు అనే ప్రచారం జరుగుతోంది. అయితే అందులో ఎలాంటి నిజం లేదు. బీపీఎల్ నుంచి వైదొలగాలని నేనే వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకున్నాను. నాకు దేశమే ముఖ్యం. తర్వాతే ఇంకేదైనా. నిజాయతీ, గౌరవం, అభిరుచితో కొన్ని సంవత్సరాలుగా క్రికెట్‌కు సేవ చేసే అవకాశం నాకు లభించింది. దాన్ని మాత్రం కొనసాగిస్తాను. నాకు మద్దతుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు' అని రిధిమా సోషల్ మీడియాలో పేర్కొన్నారు.



# బంగ్లాదేశ్ బీభత్సంపై శిఖర్ ధావన్ ఆగ్రహం

బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. అక్కడ జరుగుతున్న వరుస దాడులు, హత్యలు మానవత్వాన్ని సిగ్గుతో తలదించుకునేలా చేస్తున్నాయి. తాజాగా ఒక హిందూ వితంతువుపై ఇద్దరు వ్యక్తులు సామూహిక అత్యాచారం చేయడమే కాకుండా, ఆమెను చెట్టుకు కట్టేసి జుట్టు కత్తిరించిన ఉదంతం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కిరాతక చర్యపై టీమిండియా మాజీ ఆటగాడు శిఖర్ ధావన్ ఎక్స్ వేదికగా స్పందించారు. "బంగ్లాదేశ్‌లో ఒక హిందూ వితంతువుపై జరిగిన క్రూరమైన దాడి గురించి చదివి నా మనసు వికలమైంది. ఎక్కడైనా, ఎవరిపైనా ఇలాంటి హింసను అంగీకరించలేము. బాధితురాలికి న్యాయం జరగాలని, ఆమెకు తగిన మద్దతు లభించాలని నేను ప్రార్థిస్తున్నాను" అని ధావన్ పోస్ట్ చేశారు. బంగ్లాదేశ్‌లో గత డిసెంబర్ నెల నుంచి హింసాత్మక ఘటనలు పెచ్చుమీరాయి. కేవలం రెండు నెలల వ్యవధిలోనే కనీసం ఆరుగురు హిందూ పురుషులను దారుణంగా హత్య చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. మృతులలో వ్యాపారులు, సామాన్య పౌరులు ఉన్నారు. వీరిని కాల్చి చంపడం లేదా కత్తులతో పొడిచి చంపడం వంటి దారుణాలకు పాల్పడుతున్నారు. తాజాగా వితంతువుపై జరిగిన గ్యాంగ్ రేప్ ఘటన దేశవ్యాప్తంగా మైనారిటీ వర్గాల్లో భయాందోళనలను పెంచింది. మానవ హక్కుల సంఘాల ప్రకారం.. వందలాది హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయి, ఆస్తులను లూటీ చేశారు. గతేడాది జూలైలో సింగపూర్‌లో జరిగిన తిరుగుబాటుకు కారకుడైన షరీఫ్ ఉస్మాన్ హాదీ మరణం తర్వాత బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత ఏర్పడింది. అప్పటి నుండి నిరసన ప్రదర్శనలు హింసాత్మకంగా మారాయి. ఈ రాజకీయ అశాంతిని ఆసరాగా చేసుకున్న మతోన్మాద శక్తులు మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయి. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమైందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మైనారిటీలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతుకుతున్న పరిస్థితులు అక్కడ నెలకొన్నాయి. శిఖర్ ధావన్ కంటే ముందే మరికొందరు క్రీడాకారులు, ప్రముఖులు బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణ కోసం గొంతు వినిపించారు. అంతర్జాతీయ వేదికలపై కూడా ఈ అంశంపై చర్చ జరుగుతోంది. ఐపీఎల్, ఇతర క్రికెట్ లీగ్స్ విషయంలో ఇప్పటికే భారత్-బంగ్లా మధ్య ఉద్రిక్తతలు ఉన్న తరుణంలో, ధావన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. క్రీడాకారులు కేవలం ఆటకే పరిమితం కాకుండా, సామాజిక అన్యాయాలపై స్పందించడాన్ని నెటిజన్లు సోషల్ మీడియాలో అభినందిస్తున్నారు.



# వైభవ్ సూర్యవంశీ ఊచకోత..

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ మరోసారి దుమ్మురేపాడు. అండర్ 19 ప్రపంచకప్‌కు సన్నాహకంగా సౌతాఫ్రికాతో జరుగుతున్న యూత్ వన్డే సిరీస్ మూడో మూడో మ్యాచ్‌లో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ సెంచరీతో చెలరేగాడు. తనదైన విధ్వంసకర బ్యాటింగ్‌తో 63 బంతుల్లోనే శతకం సాధించాడు. 74 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్స్‌లతో 127 పరుగులు చేశాడు. అతనికి తోడుగా ఆరోన్ జార్జ్(106 బంతుల్లో 16 ఫోర్లతో 118) సెంచరీతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ అండర్ 19 జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 393 పరుగులు చేసింది. సౌతాఫ్రికా బౌలర్లలో ఎంటాండో సోని(3/61) మూడు వికెట్లు తీయగా.. జాసన్ రోల్స్(2/59) రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ అండర్ 19 జట్టుకు ఓపెనర్లు ఆరోన్ జార్జ్, వైభవ్ సూర్యవంశీ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ 63 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. 171.62 స్ట్రైక్‌రేట్‌తో 10 సిక్స్‌లు, 9 ఫోర్లతో వీరవిహారం చేశాడు. భారీ షాట్ ఆడే క్రమంలో అతను క్యాచ్ ఔటవ్వడంతో తొలి వికెట్‌కు నమోదైన 227 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ కాసేపటికే ఆరోన్ జార్జ్ ఔటవ్వగా.. వేదాంత్ త్రివేది(34), మోహమద్ ఇనామ్(19 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 28 నాటౌట్) రాణించారు. ఇప్పటికే ఈ సిరీస్‌ను భారత అండర్ 19 టీమ్ 2-0తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ కూడా గెలిచి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో ఉంది. ఈ సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ వరుసగా 11, 68, 127 పరుగులతో రాణించాడు. ఈ సిరీస్‌కు ముందు బిహార్ తరఫున విజయ్ హజారే ట్రోఫీ ఆడిన వైభవ్ సూర్యవంశీ.. అరుణాచల్ ప్రదేశ్‌పై 190 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. అతని ధాటికి లిస్ట్-ఏ క్రికెట్ చరిత్రలోనే బిహార్ రికార్డ్ స్కోర్ నమోదు చేసింది.

# వరల్డ్‌కప్‌నకు కివీస్ జట్టు ప్రకటన

## శాంట్నర్ కెప్టెన్సీలో బరిలోకి కివీస్



2026 వరల్డ్?కప్?నకు న్యూజిలాండ్ తమ జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు మిచెల్ శాంట్నర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. అయితే ఇటీవల వెస్టిండీస్?తో టెస్టు సిరీస్‌లో అదరగొట్టిన పేసర్ జాకబ్ డఫ్ఫీకి ఈ జట్టులో చోటు దక్కింది. దీంతో 31ఏళ్ల డఫ్ఫీ తొలిసారి తన కెరీర్‌లో వరల్డ్‌కప్ టోర్నీ ఆడనున్నాడు. ఫిన్ అలెన్, మార్క్ చాప్‌మన్, దేవన్ కాన్వే, డారిల్ మిచెల్, టిమ్ సైఫర్ట్‌లతో బ్యాటింగ్ విభాగం పటిష్ఠంగా కనిపిస్తుంది. కాన్వేతోపాటు ఫిన్ అలెన్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంది. ఇక కెప్టెన్ శాంట్నర్, ఇష్ సోధి, మిచెల్ బ్రేస్‌వెల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర నాలుగురు ఆల్‌రౌండర్లను ఎంపిక చేశారు. ఈ ప్లేయర్లు బ్యాటింగ్‌తోనే కాకుండా బౌలింగ్‌లోనూ రాణించగల సత్తా ఉన్నవాళ్లు. అలాగే మ్యాచ్ హెన్రీ, లాకీ ఫెర్గ్యూసన్, ఆడమ్ మిల్నే, జిమ్మి నీషమ్ లాంటి టాప్ క్లాస్ బౌలర్లతో బౌలింగ్ విభాగం దుర్భేద్యంగా కనిపిస్తుంది. ఈ స్టార్ బౌలర్ల క్యాంప్‌లో ఆర్సీబీ స్టార్ జాకబ్ డఫ్ఫీ ఉండనున్నాడు. అలా బ్యాటింగ్, బౌలింగ్‌లో కివీస్ జట్టు పటిష్ఠంగా కనిపిస్తుంది. ఐపీఎల్ స్టార్ ఫ్రాంచైజీ ఇటీవల అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో జాకబ్ డఫీని రూ.2 కోట్ల బేస్‌ప్రైజ్‌కు దక్కించుకుంది. గతేడాది డిసెంబర్‌లో అతడు వెస్టిండీస్?పై టెస్టు సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడాడు. ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉన్న డఫీని కివీస్ బోర్డు వరల్డ్‌కప్ ఎంపిక చేసింది. 2025లో డఫీ మొత్తం 39 ఇన్నింగ్స్‌ల్లో 17.11 యావరేజ్‌తో 81 వికెట్లు నేలకూల్చాడు. దీంతో అతడు న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సర్ రిచర్డ్ హాడ్లీ 40ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. రిచర్డ్ హాడ్లీ 1985వ సంవత్సరంలో 29 ఇన్నింగ్స్‌లో 79 వికెట్లు తీసి ఈ రికార్డ్ నెలకొల్పాడు. ఇక ప్రస్తుతం అద్భుతమై ఫామ్?లో ఉన్న డఫీని వరల్డ్‌కప్‌లో తొలి మ్యాచ్‌నుంచే బరిలోకి దింపడం పక్కా!భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా వచ్చే నెల 07న టీ20 వరల్డ్‌కప్ ప్రారంభం కానుంది. ఫైనల్ మ్యాచ్ 08న జరగనుంది. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే శ్రీలంకలో ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. లేదంటే భారత్‌లోనే తుది పోరు ఉంటుంది. ఈ టోర్నీ కోసం ఇప్పటికే భారత్ సహా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికాతో సహా అనేక దేశాలు తమతమ జట్లను ప్రకటించేశాయి. ఇంకా మరికొన్ని జట్లు తమతమ స్క్వాడ్‌లను ప్రకటించాల్సి ఉంది.

వరల్డ్‌కప్‌కు న్యూజిలాండ్ జట్టు : మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, ఆడమ్ మిల్నే, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి



# న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు సిద్ధమైన శ్రేయస్ అయ్యర్

భారత క్రికెట్ జట్టుకు శుభవార్త, ఎందుకంటే వన్డే జట్టు వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఫిట్ అని ప్రకటించారు. జనవరి 11 నుంచి ప్రారంభం కానున్న భారత్-న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో అయ్యర్ ఆడవచ్చు. BCCI భారత జట్టులో చేర్చింది, అయితే శ్రేయస్ అయ్యర్ ఆడటం అతని ఫిట్‌నెస్ ఆధారంగా ఉంటుందని కూడా చెప్పింది. దైనిక్ జాగరణ్ ప్రకారం, న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడేందుకు శ్రేయస్ అయ్యర్ ఫిట్‌గా ఉన్నాడు. గత కొన్ని రోజులుగా BCCI సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అతని శిక్షణ పూర్తయింది. నేషనల్ క్రికెట్ అకాడమీ హెడ్ VVS లక్ష్మణ్ ఇ-మెయిల్ ద్వారా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్ నివేదికను సమర్పించారు. భారత జట్టులోకి తిరిగి రాకముందు శ్రేయస్ అయ్యర్ 2 మ్యాచ్‌లు ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. అతను విజయ్ హజారే ట్రోఫీలో హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో పునరాగమనం చేశాడు. ఆ మ్యాచ్‌లో ముంబై తరపున ఆడుతూ అయ్యర్ 82 పరుగులు చేశాడు. విజయ్ హజారే ట్రోఫీలో మిగిలిన లీగ్ మ్యాచ్‌లకు అయ్యర్‌ను ముంబై జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. అతను జనవరి 8న పంజాబ్‌తో తన రెండో మ్యాచ్ ఆడనున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో క్యాచ్ పడుతున్న సమయంలో శ్రేయస్ అయ్యర్‌కు గాయమైంది. రక్తస్రావం కారణంగా అతని పరిస్థితి చాలా తీవ్రంగా మారింది, అతను ICUలో కూడా ఉండాల్సి వచ్చింది. ఇప్పుడు సుదీర్ఘ చికిత్స ప్రక్రియ తర్వాత అయ్యర్ పూర్తిగా కోలుకున్నాడు. న్యూజిలాండ్ ODI సిరీస్ కోసం భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్



# మహిళల కోసం జెమిమా రోడ్రిగ్స్ సరికొత్త అవతారం

మహిళా క్రికెటర్ జెమిమా రోడ్రిగ్స్ మైదానంలో ఎంత చురుగ్గా ఉంటారో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆమె అదే ఉత్సాహంతో మహిళల సాధికారత, భద్రత దిశగా ఒక కీలక అడుగు వేశారు. మహిళల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా హెల్మెట్‌లను రూపొందించే ట్వారా కంపెనీతో జెమిమా దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఆమె కంపెనీలో ఈక్విటీ భాగస్వామిగా వ్యవహరిస్తారు. మహిళలు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు బాధ్యతాయుతంగా ఉండాలని, తమ రక్షణను తామే చూసుకోవాలనే స్పృహ కల్పించడంలో జెమిమా క్రియాశీలక పాత్ర పోషించనున్నారు. ఈ భాగస్వామ్యం గురించి జెమిమా రోడ్రిగ్స్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "క్రీడలు మనకు క్రమశిక్షణ, నిలకడ, నమ్మకాన్ని నేర్పుతాయి. సామాన్య మహిళలకు వారి దైనందిన జీవితం కూడా ఇవే విషయాలను నేర్పుతుంది. మహిళలకు మెరుగైన రవాణా సౌకర్యాలు ఉంటే వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అలాగే సరైన భద్రత ఉంటే వారికి మరింత ధైర్యం వస్తుంది. ట్వారా కంపెనీ ఈ రెండు అంశాలపై దృష్టి సారించింది. అందుకే ఈ భాగస్వామ్యం నాకు వ్యక్తిగతంగా చాలా సంతోషాన్ని ఇస్తోంది" అని ఆమె తెలిపారు. భవిష్యత్తులో మహిళా రైడర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త డిజైన్లను తీసుకురావడంలో జెమిమా తన సలహాలను కూడా అందించనున్నారు. ట్వారా వ్యవస్థాపకురాలు అల్పనా పరీదా మాట్లాడుతూ.. జెమిమా వంటి స్ఫూర్తిదాయకమైన క్రీడాకారిణి తమ కంపెనీలో చేరడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. జెమిమాలో ఉన్న క్రమశిక్షణ, ఉత్సాహం, లక్ష్యం పట్ల ఉన్న స్పష్టత.. తమ కంపెనీ ఆలోచనలతో సరిగ్గా సరిపోతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఈ కంపెనీ హెల్మెట్‌లు ఆన్‌లైన్ ద్వారా దేశవ్యాప్తంగా 600కు పైగా నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. అయితే 2026 నాటికి ఆఫ్‌లైన్ రిటైల్ మార్కెట్‌లోకి ప్రవేశించి, ప్రతి నగరంలోని స్టోర్లలో తమ ఉత్పత్తులను అందుబాటులోకి తేవాలని కంపెనీ ప్లాన్ చేస్తోంది.



## మా ఇంటి బంగారంతో సమంత పలకరింపు

సమంత అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. దర్శకురాలు మినహా ఇప్పటివరకూ ఎవరూ ఈ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను సామ్ షేర్ చేశారు. ఈ సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్న సమంత .. ఆసక్తికర క్యాప్షన్ పెట్టారు. 'మీరు చూస్తా ఉ ఒడండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది అంటూ రాశారు. జనవరి 9న ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో అభిమానులు సంబర పడుతున్నారు. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అని కామెంట్స్ చేస్తున్నారు. 'ఓ బేబీ' తర్వాత సమంత దర్శకురాలు నందిని రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. గతేడాది అక్టోబర్ 2న దీని షూటింగ్‌ను ప్రారంభించారు. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మిస్తున్న రెండో చిత్రమిది. దర్శకుడు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరి సహ నిర్మాతలు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు సమాచారం. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు. దీనితో పాటు సమంత ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మండ్: ది బ్లడీ కింగ్‌డమ్' లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫజల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.




## శీతాకాలంలో గ్లామర్‌తో హీట్ పుట్టిస్తున్న నభా నటేష్!


కార్తికేయ 2 సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న నిఖిల్ సిద్ధార్థ్ ఆ తర్వాత అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే చిత్రం చేసి ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేదు. ఆ తర్వాత స్వయంభు మూవీని ప్రకటించారు. వాస్తవానికి గత ఏడాది ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల విడుదలకు నోచుకోలేదు. పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీగా వస్తున్న ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్త మీనన్ తో పాటు ప్రముఖ బ్యూటీ నభా నటేష్ కూడా హీరోయిన్గా నటిస్తోంది. 2026 ఫిబ్రవరి 13న విడుదల కాబోతోంది. తెలుగు , తమిళ్ , కన్నడ, హిందీ, మలయాళం భాషల్లో విడుదల కానున్న నేపథ్యంలో అటు టీజర్లు, మేకింగ్ వీడియోలు ఇప్పటికే యూట్యూబ్లో అందుబాటులోకి వచ్చి ఆడియన్స్ కి సినిమాపై అంచనాలు పెంచేసాయి. ఇందులో నిఖిల్ ఒక యోధుడిగా కనిపిస్తున్నారు. ఇటు విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో అటు నభా నటేష్ కూడా సోషల్ మీడియా వేదికగా గ్లామర్ ను వలకబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకోవడమే కాకుండా తన సినిమాపై అంచనాలు పెంచే ప్రయత్నం చేస్తోంది అని నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా తాజాగా శీతాకాలంలో హీట్ పుట్టిస్తూ అందాలను ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేసింది ఈ ముద్దుగుమ్మ



## అతడితో అనుష్క స్నేహానికే పెద్ద పీట!

ప్రభాస్-అనుష్క స్నేహం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరు కలిసి ఎన్నో సినిమాలు చేసారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య మంచి స్నేహం ఉంది. ఆ స్నేహంతోనే వాళ్లిద్దరుప్రేమికులు అయ్యారా? పెళ్లి చేసుకుంటున్నారా? అన్న ప్రచారం కూడా జరిగింది. కానీ అందులో ఎంత మాత్రం నిజం లేదు. ఇద్దరు కేవలం ఓ మంచి స్నేహితులు మాత్రమే. స్నేహితులుగా మొదలైన వారి ప్రయాణం ఇప్పుడు ఎంతో గొప్పగా సాగుతోంది. ప్రస్తుతం కలిసి నటించ కపోయినా? వారి మధ్య స్నేహం మాత్రం అంతే పదిలంగా ఉంది. ప్రభాస్ కు మంచి పిల్ల దొరకాలని, ఆ పిల్లని తానే పెళ్లి కూతుర్ని కూడా చేయాలని అనుష్క ఆశపడుతుంది. అంత గొప్ప స్నేహం వారి మధ్య ఉంది. తాజాగా ఓ టీవీ షోలో మీకు ప్రభాస్ తో స్నేహం కావాలా? అతడితో నటించడం కావాలా? అని అడిగితే అనుష్క ఏమని సమాధానం చెప్పిందో తెలుసా? అతడితో తనకు జీవితాంతం కేవలం స్నేహం మాత్రమే కావాలని, నటించడం అన్నది తాను కోరుకోవడం లేదని, కోరుకోనని కూడా చెప్పింది. ఇద్దరి మనస్తత్వాలు ఒకేలా ఉండటంతో తనకి బెస్ట్ ఫ్రెండ్ లా మారిపోయాడు అంది. ఒకసారి తనతో స్నేహం కుదిరితే జీవితాంతం ఆ అనుబంధం అలా గుర్తుండిపోతుంది. మనుషులకు, బంధాలకు అంత విలువనిచ్చే ప్రభాస్ వ్యక్తిత్వం తనకు ఎంతో నచ్చుతుందన్నారు. తనతో కలిసి నటించడానికి తానెప్పుడు కంఫర్ట్ గానే ఫీలవుతానంది. వెండి తెరపై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన అభిమానులుంటారు. తనది ప్రభాస్ ది అలాంటి జోడీనే అన్నారు. అనుష్క-ప్రభాస్ జంటగా నటించిన 'మిర్చి' బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. అంతకు ముందు 'బిల్లా' అనే యాక్షన్ సినిమాలోనూ నటించి మెప్పించారు. ఆ తర్వాత 'బాహుబలి' ఫ్రాంచైజీలోనూ నటించారు. ఈ సినిమాతో ఏకంగా పాన్ ఇండియాలోనే ఫేమస్ అయ్యారు. ఆ తర్వాత జోడీ మరోసారి కలిసి నటించే ఛాన్స్ తీసుకోలేదు. ప్రభాస్ 'బాహుబలి' తర్వాత పాన్ ఇండియా స్టార్ కావడంతో? ఇతర హీరోయిన్లతోనే పని చేస్తున్నాడు. దర్శకులు కూడా అనుష్క -ప్రభాస్ లను కలిపే ప్రయత్నాలు చేయలేదు. 'కల్కి 2' నుంచి దీపికా పదుకొణే తప్పుకోవడంతో ఆ స్థానంలోకి అనుష్కను తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది.మరి అది సాధ్యమవుతుందా? లేదా? అన్నది చూడాలి. ఇద్దరు కలిసి మరో సినిమా చేయాలని అభిమానులైతే బలంగా కోరుకుంటున్నారు. 'బాహుబలి' రిలీజ్ నుంచి డార్లింగ్ కి ఎన్నో రిక్వెస్ట్ లు వెళ్లాయి. కానీ ప్రభాస్ మాత్రం వాటిని సీరియస్‌గా తీసుకోవడం లేదు. అనుష్క మాత్రం వేర్వేరు ప్రాజెక్ట్ లు చేసింది. కానీ అవేవి కూడా ఆశించిన ఫలితాలు సాధించలేదు. చివరిగా 'ఘాటీ' తో ప్రేక్షకుల ముందుకొచ్చినా? నిరాశ పరిచిన సంగతి తెలిసిందే.





## ఆ రెండు చిత్రాలకు హైకోర్టులో ఊరట

### టిక్కెట్లు పెంచుకునేలా ఉత్తర్వులు

'ది రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల విషయంలో గతంలో సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు 'పుష్ప2', 'ఓజీ', 'గేమ్ ఛేంజర్', 'అఖండ 2' చిత్రాలకే పరిమితం చేసింది. దీంతో తాజా చిత్రాల నిర్మాతలకు ఊరట లభించినట్లయ్యింది. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదంటూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరుతూ వేర్వేరుగా పిటిషన్లు వేశారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. దీనిపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. గతంలో ఇచ్చిన తీర్పును ఆ చిత్రాల వరకే పరిమితం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఈ రెండు చిత్రాలకు టికెట్ ధరలు పెంచుకునే అవకాశం లభించింది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'ది రాజాసాబ్' జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదల కానుంది. హైకోర్టు ఉత్తర్వులతో 'ది రాజాసాబ్' బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

## మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం కావాలి

**అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడండి**

**ఆఫ్కాఫ్ నూతన కార్యవర్గానికి మంత్రి అచ్చెన్నాయుడు దిశానిర్దేశం**



**అమరావతి, జనవరి 7 (సమయం న్యూస్):**

మత్స్యకారుల కోసం అంకితభావంతో పనిచేయాలని, వారి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ (ఆఫ్కాఫ్)కు నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు మంగళవారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి వారు కృతజ్ఞతలు తెలియజేయగా, నూతన కార్యవర్గానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి మత్స్యకారుడికి చేరేలా చూడాల్సిన బాధ్యత నూతన కమిటీపై ఉందని గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, సహకార సంఘాల ద్వారా వాటికి తగిన పరిష్కార మార్గాలు చూపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి, వారి ఉపాధి అవకాశాల విస్తరణకు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. నూతన కమిటీ సభ్యులంతా పరస్పర సమన్వయంతో, అంకితభావంతో పనిచేస్తే మత్స్యకారుల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకురావచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆఫ్కాఫ్ నూతన చైర్మన్ యాటగిరి రాంప్రసాద్, వైస్ చైర్మన్ రంగారావు పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా అధ్యక్షులు పోలిశెట్టి నాగరాజు, శ్రీనివాస్, పాపారావు, నగేష్, గురునాథం, పేరయ్య, జీవీ రత్నం తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## పిడుగురాళ్ల వైద్య కళాశాలలో వచ్చే ఏడాదే ప్రవేశాలు

**వంద సీట్లు, సిబ్బంది నియామకానికి సీఎం ఆమోదం**

**పిడుగురాళ్ల, జనవరి 7 (సమయం న్యూస్):**

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలలో రెండు వేల ఇరవై ఆరు ఇరవై ఏడు విద్యా సంవత్సరం నుంచి వంద ఎంబీబీఎస్ సీట్లతో ప్రవేశాలు ప్రారంభం కానున్నాయి. ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా బోధనాసుపత్రిని నాలుగు వందల ఇరవై పడకలకు విస్తరించడానికి, అలాగే కళాశాల మరియు ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడిస్తూ, గత ప్రభుత్వం సీట్ల సంఖ్య విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించిందని, వాస్తవానికి అప్పట్లో వంద సీట్లకే అనుమతులు ఇచ్చారని విమర్శించారు.

## గోవా గవర్నర్ తో సీఎం చంద్రబాబు భేటీ

**ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చర్చ**

**అమరావతి, జనవరి 7 (సమయం న్యూస్):**

వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి వచ్చిన గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఉండవల్లిలోని తన నివాసానికి గవర్నర్‌ను ఆహ్వానించిన సీఎం, ఆయనతో పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా భోగాపురంలో నిర్మించనున్న జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యు సిటీ కోసం భూమిని అందించినందుకు అశోక్ గజపతిరాజుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంత సమగ్రాభివృద్ధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందుకు సంబంధించిన ప్రణాళికలను అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు.

## కొత్త పాస్ పుస్తకాలతో రైతుల కళ్లలో ఆనందం

**జగన్ ఫోటోల పిచ్చితో రాష్ట్రం సర్వనాశనం**

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజం**

**రాజముద్రతో రైతుల ఇళ్లకే పట్టాదారు పాస్ పుస్తకాలు**

**రెవెన్యూ సమస్యలు లేని రాష్ట్రమే లక్ష్యం**

**అమరావతి, జనవరి 7 (సమయం న్యూస్):**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజల మద్దతు వెల్లువెత్తుతోందని, ముఖ్యంగా రాజముద్రతో కొత్తగా జారీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలతో రైతుల్లో ఆనందం నెలకొందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, ఏడాదిలోనే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు. గత ఐదేళ్ల జగన్ ప్రభుత్వ హయాంలో రీఉసర్వే పేరుతో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.

జగన్ తన ఫోటోలతో ముద్రించిన పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి వ్యవస్థను రాజకీయ ప్రచారానికి వాడుకున్నారని, ఇది రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం కలిగించడమే కాకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని మంత్రి విమర్శించారు. రీఉసర్వే ప్రక్రియలో హద్దురాళ్లపై కూడా జగన్ తన బొమ్మలు వేయించుకుని పైశాచిక ఆనందం పొందారని, ప్రజల నెత్తిన తన పిచ్చిని రుద్దిన ఆ తీరు క్షమించరానిదని మండిపడ్డారు. రాష్ట్రంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో జనవరి రెండు నుంచి తొమ్మిది వరకు గ్రామసభల ద్వారా కొత్త పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తాను ఇన్చార్జి మంత్రిగా ఉన్న నెల్లూరు జిల్లాలో తొంభై మూడు వేల తొమ్మిది వందల ఎనభై ఆరు, సొంత జిల్లా నంద్యాలలో యాభై ఒక వెయ్యి పదిహేడు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు నెల్లూరులో ఇరవై నాలుగు వేల ఎనిమిది వందల అరవై నాలుగు, నంద్యాలలో ఇరవై ఒక వెయ్యి నాలుగు వందల డెబ్బై పుస్తకాల పంపిణీ పూర్తయిందని వివరించారు.

కొత్త పాస్‌పుస్తకాలు ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూ ఆర్ కోడ్‌తో, దేశంలో ఎక్కడా లేని విధంగా ఆధునిక సాంకేతికతతో ముద్రించడం జరిగిందని మంత్రి తెలిపారు. రైతులు ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేస్తే ఉచితంగా సరిదిద్దుతామని భరోసా ఇచ్చారు. భూసర్వే పూర్తయిన తర్వాత పాస్‌పుస్తకాలను నేరుగా రైతుల ఇళ్లకు పంపిణీ చేసే గొప్ప కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని మంత్రి ఫరూక్ కొనియాడారు.

# మిర్చి రైతులకు భరోసా

- ధరల స్థిరీకరణకు ముందస్తు చర్యలు
- కోల్డ్ స్టోరేజీలోని సరుకుపైనా రుణాలు
- వంద శాతం ఇ-క్రాప్ నమోదు: మంత్రి అచ్చెన్నాయుడు



**గుంటూరు, జనవరి 7 (సమయం న్యూస్):**

మిర్చి ధరల విషయంలో గత ఏడాది రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు ఈసారి పునరావృతం కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు గుంటూరులోని వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో మిర్చి సీజన్‌పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏడాది మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. గత ఏడాది ధరలు బాగుండటంతో రైతులు విపరీతంగా సాగు చేయడం వల్ల మార్కెట్లో సమస్యలు వచ్చాయని, ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తున్నామని చెప్పారు. ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తే ధరలు నిలకడగా ఉంటాయో రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించినట్లు తెలిపారు. పంటల ధరలను బట్టి సాగు చేసేలా క్లస్టర్ విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, దీనిపై రైతులకు అధికారులు పూర్తి అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు.

గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం, దిగుబడి తగ్గినట్లు మంత్రి గణాంకాలతో వివరించారు. గత ఏడాది సుమారు రెండు లక్షల హెక్టార్లలో సాగు జరగగా, ఈ ఏడాది అది ఒక లక్షా ఆరు వేల హెక్టార్లకు తగ్గిందన్నారు. అలాగే ఉత్పత్తి కూడా ఆరు లక్షల మెట్రిక్ టన్నుల నుంచి ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల మెట్రిక్ టన్నులకు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఏడాది తేజ రకం మినహా మిగిలిన రకాలకు ధరలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. డిసెంబర్ నుంచి జనవరి వరకు పంట మార్కెట్‌కు వస్తుందని, సీజన్‌లో సుమారు లక్ష బస్తాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మిర్చి సాగు చేసిన రైతుల వివరాలను పూర్తిగా రికార్డు చేస్తున్నామని, నూటికి నూరు శాతం ఇఉక్రాప్ నమోదు జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే నల్లి తామర వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తగిన నివారణ చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ ఉంచిన మిర్చికి కూడా రుణాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మిర్చి మార్కెట్ యార్డుల్లో రైతులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వంద కంప్యూటర్ వెయిట్ మిషన్లు సరిపోవని, వాటి సంఖ్యను వెంటనే పెంచాలన్నారు. రైతులకు తప్పనిసరిగా రసీదులు అందజేయాలని, అలా చేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యార్డులో రైతులకు తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ, విశ్రాంతి కోసం బెడ్ షీట్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈసారి సీజన్ ముందుగా రావడం వల్ల రైతులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ముందుగానే ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఆకస్మిక వర్షాలు కురిస్తే బస్తాలు తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని రైతులు కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఎం. విజయ సునీత, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, డీసీసీబీ చైర్మన్ హరిబాబు, ఎగుమతిదారులు, రైతులు, కమిషన్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# 2047 నాటికి అందరికీ బీమా సౌకర్యం



- మారుమూల ప్రాంతాలకూ సేవలు విస్తరించాలి: సీఎస్ విజయానంద్
- 5,000 గ్రామ పంచాయతీలను దత్తత తీసుకున్న బీమా సంస్థలు
- సచివాలయంలో రాష్ట్ర స్థాయి బీమా కమిటీ సమావేశం

**అమరావతి, జనవరి 7 (సమయం న్యూస్):**

భారత బీమా నియంత్రణ మరియు అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డీఏఐ) లక్ష్యానికి అనుగుణంగా 2047 నాటికి రాష్ట్రంలోని ప్రతి పౌరునికి బీమా సౌకర్యం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఆయన అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఇన్సూరెన్స్ కమిటీ (ఎస్ఎల్ఐసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా బీమా సేవలను విస్తరించడంపై చర్చించారు. సామాన్యులకు బీమా ప్రయోజనాలు చేరేలా ఎలాంటి వ్యూహాలు అనుసరించాలనే దానిపై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. జీవిత బీమా, పంటల బీమా, మోటారు మరియు ఆరోగ్య బీమా రంగాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు ఆయా రంగాలకు ప్రత్యేకంగా ఉప కమిటీలను ఏర్పాటు చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించే క్రమంలో లీడ్ బీమా సంస్థలు మొదటి విడతలో సుమారు 5,000 గ్రామ పంచాయతీలను దత్తత తీసుకున్నాయని వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 2047 నాటికి అందరికీ బీమా అనే లక్ష్యాన్ని చేరుకోవడానికి సెర్ప్, మెప్మా, స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ విభాగాలతో పాటు కార్మిక, రవాణా, ఎంఎస్ఎంఈ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని సీఎస్ సూచించారు. ఆయా శాఖల పరిధిలోని వారందరికీ బీమా వర్తించేలా వారిలో అవగాహన కల్పించాలన్నారు. బీమా ఆవశ్యకతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు అన్ని శాఖల కార్యదర్శులకు, జిల్లా కలెక్టర్లకు వెంటనే తగిన ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ఆర్థిక శాఖ అధికారులను సీఎస్ ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు వివిధ విభాగాలు చురుగ్గా పాల్గొని, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించి వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బ్యాంకింగ్ రంగంలో ఎస్ఎల్‌బీసీ పాత్ర మాదిరిగానే బీమా రంగంలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పడమే రాష్ట్ర స్థాయి బీమా కమిటీ లక్ష్యమని, ఇది ఐఆర్‌డీఏఐ, రాష్ట్ర ప్రభుత్వం, బీమా కంపెనీలతో కూడిన త్రైపాక్షిక వ్యవస్థగా పని చేస్తుందని అధికారులు తెలిపారు. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా బీమా కవరేజీని అంచనా వేసి, బీమా వ్యాప్తిని మరింత పెంచేందుకు చర్యలను సిఫార్సు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐఆర్‌డీఏఐ నియమించిన మూడు ప్రధాన బీమా సంస్థలైన పిఎన్‌బి మెట్‌లైఫ్, స్టార్ హెల్త్, యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలు బీమాపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక అవసరాలకు తగ్గట్టుగా వినూత్న బీమా ఉత్పత్తులను రూపొందించడానికి లీడ్ బీమా సంస్థలు ఇతర కంపెనీలతో కలిసి పని చేస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ఉప కార్యదర్శి సూరజ్ ధనంజయ్, ఐఆర్‌డీఏఐ డిజిఎం పార్థసారథి, యూనివర్సల్ సోంపో హెడ్ ఎస్. రాజేశ్, స్టార్ హెల్త్ బిజినెస్ హెడ్ కెబిబి శ్రీనివాస్, సాగర్ పాల, పిఎన్‌బి మెట్‌లైఫ్ క్లస్టర్ మేనేజర్లు సిద్ధార్థ్, శ్రీనివాసరావు, ఎస్ఎల్‌బీసీ చీఫ్ మేనేజర్ జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే వర్చువల్ విధానంలో సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్, ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, ఎంఎస్ఎంఈ సీఈఓ విశ్వ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మే నెలాఖరుకల్లా రహదారుల పనులు పూర్తి

- రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 3,380 కోట్లతో నిర్మాణాలు
- డిసెంబర్ నాటికి బందరు పోర్టు సిద్ధం
- గిలకలదిండి హార్బర్‌కు మాజీ మంత్రి నడికుదిటి నరసింహారావు పేరు
- మంత్రులు బి.సి. జనార్ధన్ రెడ్డి, కొల్లు రవీంద్ర వెల్లడి

**మచిలీపట్నం, జనవరి 7 (సమయం న్యూస్):**

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే ఏడాది మూడు వేల మూడు వందల ఎనభై కోట్ల రూపాయల భారీ వ్యయంతో రహదారుల నిర్మాణం, మరమ్మతు పనులు చేపడుతున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి వెల్లడించారు. నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా ఈ పనులన్నీ వచ్చే మే నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం మచిలీపట్నం కలెక్టరేట్ లో రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఇతర అధికారులతో కలిసి బందరు ఓడరేవు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, రహదారుల పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మౌలిక సదుపాయాల కల్పనకు, రహదారుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, తద్వారా రాష్ట్రానికి పరిశ్రమలు రావడానికి మార్గం సుగమం చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే వెయ్యి ఎనభై ఒక్క కోట్ల రూపాయల వ్యయంతో పదహారు వేల కిలోమీటర్ల మేర రహదారుల మరమ్మతులు, గుంతలు పూడ్చే కార్యక్రమం పూర్తి చేశామని మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు.

ప్రతిష్టాత్మక బందరు ఓడరేవు నిర్మాణం యాభై శాతానికి పైగా పూర్తయిందని, ఇప్పటివరకు దీనికోసం వెయ్యి ఏడు వందల అరవై కోట్ల రూపాయలు ఖర్చు చేశామని మంత్రి తెలిపారు. మిగిలిన నలభై రెండు శాతం పనులను పూర్తి చేసి, ఈ ఏడాది డిసెంబర్ నాటికి పోర్టును కచ్చితంగా అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నిర్మాణంలో సీ మౌత్ డిజైన్ పరంగా వచ్చిన సాంకేతిక సమస్యలను చెన్నై ఐఐటీ నిపుణుల సాయంతో పరిష్కరించామని, ఈ పనులను జూన్ నెలాఖరుకల్లా పూర్తి చేస్తామని చెప్పారు. ఈ హార్బర్ కోసం విశేష కృషి చేసిన మాజీ మంత్రి దివంగత నడికుదిటి నరసింహారావు పేరును హార్బర్‌కు పెడుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మంత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు ముఖ్యమంత్రికి జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత ఐదేళ్లలో అప్పటి ప్రభుత్వం రహదారులను పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చాక వెయ్యి కోట్ల రూపాయలతో గుంతలు పూడ్చామని గుర్తు చేశారు. మచిలీపట్నం నియోజకవర్గంలో నలభై ఆరు కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టేందుకు సహకరించిన మంత్రి జనార్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మార్చి పదిహేను నుంచి వేట నిషేధం అమల్లోకి వస్తుందని, జూన్ పదిహేను నాటికి హార్బర్ కార్యకలాపాలు మొదలయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డిఆర్ఓ కే. చంద్రశేఖర రావు, డీసీఎంఎస్ అధ్యక్షులు బండి రామకృష్ణ, పోర్టు, ఆర్అండ్‌బీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజానగరానికి 'జూ' కళ!

- దివాన్ చెరువులో జూపార్కు ఏర్పాటుకు కసరత్తు
- 250 హెక్టార్లలో సహజసిద్ధమైన పార్కు
- కేంద్ర బృందంతో కలిసి స్థలాన్ని పరిశీలించిన ఎంపీ పురంధేశ్వరి
- పర్యావరణ శాఖ సానుకూలత.. త్వరలోనే కార్యాచరణ



**రాజానగరం, జనవరి 7 (సమయం న్యూస్):**

ప్రకృతి ప్రేమికులను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలో త్వరలోనే భారీ జూపార్కు ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి నేతృత్వంలో కేంద్ర బృందం బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించడంతో రాజానగరం పర్యాటక చిత్రపటంలో చేరనుంది. రాజానగరం మండల పరిధిలోని దివాన్ చెరువులో ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ భూములను ఎంపీ పురంధేశ్వరి, ఢిల్లీ నుంచి వచ్చిన సెంట్రల్ జూ అథారిటీ అధికారుల బృందం పరిశీలించింది. ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులు, అటవీ విస్తీర్ణం, నీటి లభ్యత, పర్యావరణ అనుకూలత వంటి అంశాలపై అధికారులతో కలిసి ఎంపీ అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పురంధేశ్వరి మాట్లాడుతూ.. రాజానగరంలో మొత్తం 311 హెక్టార్ల రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా అందుబాటులో ఉందన్నారు. ఇందులో సుమారు 250 హెక్టార్ల భూమిని జూపార్కు కోసం వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. జంతువులు, పక్షులను బోనుల్లో బంధించినట్లు కాకుండా, అవి స్వేచ్ఛగా తిరిగేలా సహజ వాతావరణంలోనే (సఫారీ తరహాలో) ఈ జూపార్కును అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. జూపార్కు ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారని ఎంపీ తెలిపారు. సాధ్యాసాధ్యాల పరిశీలన కోసం ఆఫీసర్ బెన్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి బృందాన్ని పంపినట్లు చెప్పారు. పరిశీలన అనంతరం ఈ ప్రదేశం జూపార్కుకు అన్ని విధాలా అనుకూలమని బృందం నిర్ధారించిందని, త్వరలోనే దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందిస్తామని ఆమె వెల్లడించారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, సెంట్రల్ జూ అథారిటీ సభ్య కార్యదర్శి డా. వి. క్లైమెంట్ బెన్, వన్యప్రాణి విభాగం ఐజీ అజయ్, రాజమహేంద్రవరం డీఎఫ్ఓ బి. ప్రభాకర రావు, రాష్ట్ర సిల్వికల్చరిస్ట్ ఆర్. శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ దావీద్ రాజు, పద్మావతి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లత, ఎఫ్బీఓ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# పులికాట్ తీరాన.. విదేశీ విహంగాల జాతర!



- 10, 11 తేదీలలో అట్టహాసంగా 'ఫ్లెమింగో ఫెస్టివల్'
- సాహస క్రీడలు, జలపాతాల సందడి.. ఉచిత బస్సుల ఏర్పాటు
- విస్తృత ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం
- పర్యాటకులు తరలిరావాలని కలెక్టర్, ఎమ్మెల్యే పిలుపు

**సూళ్లూరుపేట, జనవరి 7 (సమయం న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ పర్యాటక ముఖచిత్రమైన పులికాట్ సరస్సు తీరం మరోసారి పండుగ శోభను సంతరించుకోనుంది. పక్షుల కిలకిలరావాలు, ఆహ్లాదకరమైన వాతావరణం నడుమ జనవరి 10, 11 తేదీలలో 'ఫ్లెమింగో ఫెస్టివల్'ను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. గతేడాది కంటే మిన్నగా, మరింత వైభవంగా ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వెల్లడించారు. బుధవారం సూళ్లూరుపేటలోని జెడ్పీ హైస్కూల్ మైదానంలో ఏర్పాట్లపై నిర్వహించిన మీడియా సమావేశంలో కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే మాట్లాడారు. ఈసారి ఫెస్టివల్‌లో పర్యాటకులకు సరికొత్త అనుభూతిని పంచేలా అధికారులు చర్యలు చేపట్టారు.

## ముఖ్య ప్రదేశాలు

నేలపట్టు పక్షుల అభయారణ్యం, ఆటకాని తిప్ప, బి.వి. పాలెం పాయింట్‌లతో పాటు కొత్తగా ఉబ్బలమడుగు జలపాతం, ఇరుక్కం ఐల్యాండ్‌లలో కూడా వేడుకలు నిర్వహిస్తున్నారు. బి.వి. పాలెం వద్ద పారా గ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్ వంటి అడ్వెంచర్ స్పోర్ట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. మత్స్యకారులకు ఉపాధి కల్పించేలా.. 40 నిమిషాల బోటింగ్ కు రూ.30, ఇరుక్కం ఐల్యాండ్ కు రానుపోను రూ.100 గా ధరలు నిర్ణయించారు. సందర్శకుల సౌకర్యార్థం నేలపట్టు, సూళ్లూరుపేట, బి.వి. పాలెం ప్రాంతాల నుంచి ఉచిత బస్సులను నడపనున్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు రెండు రోజుల పాటు ప్రభుత్వ ఖర్చులతో సుమారు 6 వేల మంది విద్యార్థులను ఫెస్టివల్‌కు తీసుకురానున్నారు.

## డ్రోన్ నిఘా - పటిష్ట భద్రత

జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ.. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఫెస్టివల్ జరిగే అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా ఉంచుతామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కలెక్టర్ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు జరిగాయన్నారు. గతంలో కంటే భిన్నంగా ఈసారి ఇరుక్కం ఐల్యాండ్, ఉబ్బలమడుగులోనూ కార్యక్రమాలు ఉన్నాయని, పర్యాటకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వంశీ, వెంకటగిరి డీఎఫ్ఓ శ్రీకాంత్, ఆర్డీవోలు శ్రీకాళహస్తి, భానుప్రకాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి, పాల్గొన్నారు.

# వైద్య విద్యలో గుజరాత్ తరహా విధానం

- అంతర్జాతీయ ప్రమాణాలతో సామాన్యులకు వైద్య విద్య
- కార్పొరేట్ సంస్థలకు పీపీపీ విధానంలో అవకాశం
- ఎంబీబీఎస్ సీట్లతో సమానంగా పీజీ సీట్లు చేస్తాం
- జాతీయ వైద్య కమిషన్ చైర్మన్ డాక్టర్ అభిజత్ చంద్రకాంత్ సేథ్



**విజయవాడ, జనవరి 7 (సమయం న్యూస్):**

వైద్య విద్యను సామాన్యులకు చేరువ చేస్తూనే, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే జాతీయ వైద్య కమిషన్ లక్ష్యమని ఆ కమిషన్ చైర్మన్ డాక్టర్ అభిజత్ చంద్రకాంత్ సేథ్ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కృత్రిమ మేధ, డిజిటల్ హెల్త్ కేర్ వంటి ఆధునిక సాంకేతికతను వైద్య విద్యలో జోడిస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. అంతకుముందు ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయి వైద్య విద్యకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

వైద్య విద్యలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానంపై డాక్టర్ సేథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్ రాష్ట్రంలో ఈ విధానం ఇప్పటికే విజయవంతంగా అమలవుతోందని, దానినే దేశవ్యాప్తంగా విస్తరించే యోచనలో ఉన్నామన్నారు. గతంలో కేవలం లాభాపేక్ష లేని సంస్థలకే అనుమతి ఉండగా, ఇకపై లాభాపేక్ష ఉన్న కార్పొరేట్ కంపెనీలు కూడా పీపీపీ పద్ధతిలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేసుకునేలా నిబంధనలు సవరించినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు కలిసి పనిచేయడం వల్ల వనరులను సమర్థవంతంగా వాడుకోవచ్చని చెప్పారు. పీపీపీ పద్ధతిలో నడిచే ఆసుపత్రులు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయి కాబట్టి రోగులకు ఉచిత లేదా రాయితీపై వైద్యం అందుతుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే వైద్య కళాశాలల గుర్తింపు ప్రక్రియను సరళతరం చేస్తామని, కౌన్సెలింగ్ ప్రక్రియలో జాప్యం లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కేవలం బయోమెట్రిక్ హాజరే కాకుండా నాణ్యతే ప్రమాణంగా గుర్తింపు ఇస్తామని, వైద్య విద్యలో నాణ్యత పెంచేందుకు క్లినికల్ పరిశోధనలను తప్పనిసరి చేయడంతో పాటు కొత్తగా పీహెచ్‌డీ స్పెషాలిటీ కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు.

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం అండర్ గ్రాడ్యుయేట్ సీట్లతో పోలిస్తే పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు నలభై శాతమే ఉన్నాయని, రాబోయే రోజుల్లో వీటిని ఎంబీబీఎస్ సీట్లతో సమానంగా పెంచే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. తాలూకా స్థాయి ఆసుపత్రుల్లో వైద్యుల కొరత తీర్చేందుకు ఫ్యామిలీ మెడిసిన్ విధానం తీసుకువస్తున్నామని, దీని ద్వారా సుమారు ఐదు వందల సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు శత జయంతిని పురస్కరించుకుని జనవరి పన్నెండున విశ్వవిద్యాలయ రీసెర్చ్ డే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ప్రభుత్వ వైద్య కళాశాలకు పరిశోధనల కోసం ఏటా యాభై లక్షల రూపాయలు, క్రీడల కోసం ఇరవై ఐదు లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఇ. లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో సంక్రాంతి శోభ

## రేపటి నుంచి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన

## పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

## కాకినాడలో శాంతి భద్రతలపై సమీక్ష



**పిఠాపురం, జనవరి 7 (సమయం న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు మూడు రోజుల పర్యటన నిమిత్తం తన సొంత నియోజకవర్గమైన పిఠాపురానికి రానున్నారు. గురువారం రాత్రికి ఆయన పిఠాపురం చేరుకుంటారు. శుక్రవారం ఉదయం పీఠికాపుర సంక్రాంతి మహోత్సవం పేరిట నిర్వహించనున్న ముందస్తు సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొంటారు. ఉదయం పది గంటల ముప్పై నిమిషాలకు ఆర్ఆర్‌బీహెచ్ఆర్ కళాశాల మైదానానికి చేరుకుని సంక్రాంతి సంబరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం పదకొండున్నర గంటలకు నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఆ తర్వాత సంక్రాంతి మహోత్సవంలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు, అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను తిలకిస్తారు. శుక్రవారం సాయంత్రం పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ముంపునకు గురైన ఇందిరానగర్ కాలనీ, రైల్వే స్టేషన్ సమీపంలోని మోహన్ నగర్ ప్రాంతాలను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకుంటారు.

పర్యటనలో భాగంగా శనివారం ఉదయం గొల్లప్రోలు ప్రాంతంలోని ఇళ్ళ స్థలాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలిస్తారు. అక్కడి నుంచి ఉదయం పదిన్నరకు కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకుని జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాలకు చేరుకుని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు.

పిఠాపురం వేదికగా మూడు రోజులపాటు నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు ఆద్యంతం తెలుగుదనం ఉట్టిపడేలా సాగనున్నాయి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. మొదటి రోజు సంక్రాంతి అనగానే గుర్తుకు వచ్చే హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, జానపద గీతాలాపనలు, వీర నాట్యాలు, ఉరుముల నృత్యాలు, తప్పెట గుళ్ళు, గరగు నృత్యాలు, లంబాడ నృత్యం, డప్పులు, గిరిజన సంప్రదాయ నృత్యరీతి అయిన థింసా, అలాగే కూచిపూడి, భరతనాట్యం తదితర శాస్త్రీయ నాట్య ప్రదర్శనలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. రెండో రోజు జనవరి పదో తేదీన మొదటి రోజు ప్రదర్శనలతోపాటు కేరళ సంప్రదాయ మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనలు ఉంటాయి. చివరి రోజు గ్రామీణ జానపదుల పాటలు, సినీ మ్యూజికల్ నైట్ కార్యక్రమాలు ఆహుతులను అలరించనున్నాయి.

# ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తాం

## క్లీన్ ఎనర్జీలో దేశానికే దిక్సూచిగా రాష్ట్రం - 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యం

## నెడ్‌క్యాప్ ఎండీ డాక్టర్ కమలాకర్ బాబు

## విజయవాడలో ఘనంగా ప్రకాష్‌మయ్ ఎనర్షియా అవార్డుల ప్రదానం




**విజయవాడ, జనవరి 7 (సమయం న్యూస్):**

రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, క్లీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి మార్గదర్శకంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని నెడ్‌క్యాప్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. కమలాకర్ బాబు తెలిపారు. విజయవాడలోని లెమన్ ట్రీ హోటల్‌లో బుధవారం జరిగిన ప్రకాష్‌మయ్ ఎనర్షియా అవార్డ్స్ రెండు వేల ఇరవై ఆరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వివిధ రంగాల్లో గ్రీన్ ఎనర్జీ కోసం విశేష కృషి చేసిన ఇరవై రెండు మందికి ఈ సందర్భంగా అవార్డులను అందజేసి సత్కరించారు. వివిధ రాష్ట్రాలు, పునరుత్పాదక ఇంధన నోడల్ ఏజెన్సీలు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారాలను అందించినట్లు ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కమలాకర్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అక్టోబర్ రెండు వేల ఇరవై నాలుగులో ప్రభుత్వం నూతన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ పాలసీ ద్వారా రాష్ట్రంలో నూట అరవై గిగావాట్ల క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిని సాధించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. భారత ప్రభుత్వం రెండు వేల ముప్పై నాటికి నిర్దేశించిన ఐదు వందల గిగావాట్ల పునరుత్పాదక ఇంధన లక్ష్యానికి అనుగుణంగా, అలాగే స్వర్ణాంధ్ర ప్రదేశ్ రెండు వేల నలభై ఏడు విజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ గ్రీన్ పాలసీ విధానాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. ఈ విధానం కింద గాలి విద్యుత్, సౌర విద్యుత్, హైబ్రిడ్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి ఆధునిక వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.

ఇప్పటివరకు ఎనభై మూడు గిగావాట్ల సామర్థ్యానికి అనుమతులు మంజూరు చేయగా, ఈ రంగంలో సుమారు ఆరు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రావడం రాష్ట్రానికి గర్వకారణమని ఎండీ తెలిపారు. అదేవిధంగా యాభై ఒక గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సంబంధించిన ఆర్డర్లు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. దేశం నిర్దేశించిన విధంగా రెండు వేల నలభై ఏడు నాటికి నెట్ జీరో కార్బన్ ఉద్గారాల స్థాయికి చేరుకోవాలనే లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించిందన్నారు. క్లీన్ ఎనర్జీ విస్తరణ ద్వారా కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇటీవల మహారాష్ట్రలో నిర్వహించిన జాతీయ స్థాయి కార్యక్రమంలో పునరుత్పాదక ఇంధన రంగంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు ఏపీకి నాలుగు ప్రతిష్టాత్మక అవార్డులు లభించడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పర్యవేక్షణలో రాష్ట్ర ఇంధన రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని కమలాకర్ బాబు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు నమ్మకమైన, చౌకైన, నాణ్యమైన విద్యుత్తును అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.